

ఆలోచనల్లో నిజాయితీ. వాక్కులో ధైర్యం. చేతల్లో నిబద్ధత ఉన్నవారే మనకు అవసరం

\- సరోజిని నాయుడు

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 127 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (01-01-2023) | పేజీలు : 10

## లారెస్ ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

**జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ డిమాండ్**



**హైదరాబాద్, (జనస్వరం) :** పరవాడ ఫార్మా సిటీలోని లారెస్ ఫార్మా సంస్థలో చోటుచేసుకున్న ప్రమాదంలో నలుగురు కార్మికులు దుర్మరణం పాలవ్వడం దురదృష్టకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆ కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబాలకు న్యాయబద్ధమైన ఆర్థిక పరిహారం ఇవ్వడంతోపాటు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలోనే తీవ్రంగా గాయపడి విషమ పరిస్థితిలో ఉన్న మరో కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విశాఖ ప్రాంతంలోని ఫార్మా పరిశ్రమల్లోనూ, ఇతర పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయన్నారు. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలను పరిశీలించాల్సిన అధికారులు, సంబంధిత కమిటీల సభ్యులు ఏ మేరకు పని చేస్తున్నారనే ప్రశ్న ప్రమాదాలు సంభవించిన ప్రతిసారీ ఉత్పన్నమవుతుందన్నారు. విశాఖ ప్రాంతంలోని ప్రతి పరిశ్రమలోనూ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలన్నారు.

**కందుకూరు ప్రమాదం దురదృష్టకరం**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరులో తెలుగుదేశం పార్టీ సభ జరుగుతుండగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఎనిమిది మంది మృతి చెందడం, మరి కొందరు ఆసుపత్రి పాలవడం చాలా దురదృష్టకరమని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే వెన్నుదన్ను. అటువంటి కార్యకర్తలు ఇలా ప్రమాదం బారినపడి మృతి చెందడం ఎంతో విచారకరమన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆసుపత్రి పాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.







## జనస్వరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అనంతపురం, (జనస్వరం) :** జనస్వరం న్యూస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సర క్యాలెండర్ ను జనసేనపార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భావానిరవి కుమార్ అనంతపురంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసే విధంగా పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జరస్వరం మీడియా టీం కృషి వెలకట్టలేనిదని అయన అన్నారు. అనంతరం జనస్వరం ఎడిటర్, వ్యవస్థాపకులు సాకే నరేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసే విధంగా పని చేయాలనదే ధ్యేయంగా జనస్వరం టీం పని చేస్తుందని తెలియజేశారు. జనసేన పార్టీకి అధికారం కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ టెన్షన్..! రేషన్ పరేషాన్..!!

– పేదల గుండెల్లో రైళ్లు – లక్షలాది రేషన్ కార్డుల రద్దు – పింఛన్ల నిలిపివేతతో గగ్గోలు – దిక్కుతోచని వృద్ధులు, వికలాంగులు – కన్నీరు మున్నీరవుతున్న మహిళలు – దశాబ్దాలుగా వచ్చే పెన్షన్లు స్టాప్ – మొండిగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఈమధ్య తన పుట్టిన రోజు సందర్భంగా కేకు కోయడం సంతోషమే... ఆ సందర్భంగా 2.5 లక్షల కొత్త పింఛన్లను మంజూరు చేయడం కూడా ఆనందమే... అదే సమయంలో కేకు కోసినంత సులువుగా జగన్ ప్రభుత్వం మరో రెండు కోతలు కోసింది... అవేంటో తెలుసా? దాదాపు 4 లక్షల పింఛన్లకు కోత! 15 లక్షల రేషన్ కార్డులకు కూడా కోత! ఆ రెండు నిర్ణయాలూ పేదల గుండెకోతగా మారాయి... ఏ ఆసరా లేని వృద్ధుల, వికలాంగుల, వితంతవుల ఆశలకు కోత పెట్టాయి... బియ్యం అందించే రేషన్ కార్డులను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బడుగు జీవుల పొట్టకొడుతోంది. ఉన్నట్టుండి రేషన్ కార్డులను రద్దు చేస్తే ఎలాగంటూ పేదలు లబోదిబోమంటున్నారు. ఇక దశాబ్దాలుగా పింఛన్ అందుకుంటున్న వృద్ధులు ఉన్నపళంగా ప్రభుత్వ సాయాన్ని ఆపేస్తే ఎలాగంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామ సచివాలయం దగ్గరకైనా వెళ్లి చూడండి... ఎలాంటి ఆసరాలేని వృద్ధులు కన్నీటితో తమ పింఛన్ ఎందుకు ఆగిపోయిందంటూ అడుగుతున్న దృశ్యాలు కనిపిస్తాయి. నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు జాలిగా తమ పెన్షన్ ఆగిపోయిందంటూ గోడు పెడుతున్న దృశ్యాలు కనిపిస్తాయి. స్థానిక నేతల నుంచి ఎమ్మెల్యేల వరకు ఎవరి దగ్గర చూసినా వృద్ధులు, మహిళలు వాపోతున్న సన్నివేశాలు కనిపిస్తాయి. ప్రభుత్వం నెలనెలా అందించే బియ్యంతోనే కడుపు నింపుకుంటున్నామంటూ గగ్గోలు పెడుతున్న పేదల విన్నపాలు వినిపిస్తాయి. కేంద్రం ఇచ్చే రేషన్ సరుకులను కూడా అందుకోనివ్వకుండా కార్డులను రద్దు చేస్తే ఎలాగంటూ ఉక్రోషంతో అడిగే ప్రశ్నలు వినిపిస్తాయి. కానీ... ఈ విన్నపాలకు కానీ, వేదనలకు కానీ, కన్నీటి వేడికోళ్లకు కానీ, ప్రశ్నలకు కానీ సమాధానం సచివాలయం అధికారుల నుంచి సచివుల వరకు ఎవరి దగ్గర లేదు. "అర్హులైన వారికి ప్రభుత్వ సాయం అందకుండా ఉండకూడదు. అనర్హులకు మాత్రం సాయం అందకూడదు..." అనే ఊకదంపుడు ఉపమానాలు చెబుతూ ముఖ్యమంత్రి నుంచి స్థానిక నేతల వరకు సమర్థించుకోవడం మాత్రం కనిపిస్తోంది. నిజమే... రేషన్‌కార్డుల లబ్దిదారుల్లో కానీ, పింఛన్ అందుకుంటున్న వారిలో కానీ అనర్హులు ఉండకూడదనేది అందరూ అంగీకరించే విషయమే. కానీ అలాంటి వారి ఏరివేత ప్రక్రియలో నిజమైన పేదలు, వృద్ధులు కూడా ఉండకూడదనేది కూడా ఎవరూ కాదనలేని నిజం. కానీ ఇప్పుడు రాష్ట్రంలో అదే జరుగుతోందని క్షేత్ర స్థాయి పరిశీలనలో తేలుతోంది. శారీరకమైన లోపంతో బతుకును భారంగా ఈడుస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వ సాయమే భరోసా. అలా దశాబ్దాలుగా పింఛన్ అందుకుంటున్న దివ్యాంగులందరూ, ఇప్పుడు మళ్లీ తమ వైకల్యాన్ని నిరూపించే డాక్టర్ సర్టిఫికెట్ చూపించాలని నిబంధన విధించడమే అమానుషంగా కనిపిస్తోంది. "ఎప్పుడో ఇరవై ఏళ్లు, పదేళ్ల నాటి వైద్య నిరూపణ పత్రాలను ఉన్నట్టుండి ఇప్పుడు చూపించమంటే ఎలాగం"టూ కన్నీళ్లతో వేడుకుంటున్న వికలాంగుల వేదన అరణ్యరోదనగా మిగులుతోంది. "పింఛన్ 200 రూపాయలుగా ఉన్నప్పటి నుంచి ప్రభుత్వ సాయం అందుకుంటున్నాం. ఇప్పుడు మా అర్హతను మళ్లీ నిరూపించుకోవాలంటే ఎలా?" అంటూ కన్నీరుమున్నీరవుతూ ప్రశ్నిస్తున్న వృద్ధులు, మహిళలు ప్రతి గ్రామంలోను కనిపించడమే... ఏరివేత ప్రక్రియలో వెనకా ముందూ చూసుకోకుండా, ఏవేవో కొత్త నిబంధనలతో ప్రభుత్వం మొండిగా ముందుకు సాగుతోందనడానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. లిచెప్పేదొకటి... చేసేదొకటి... "రాష్ట్రంలో 80 శాతం మంది తెల్ల రేషన్ కార్డులపై బతుకుతున్నారు" అంటూ ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీ సాక్షిగా వ్యాఖ్యానించారు. అంతేకాదు, "మేం ప్రతి ఆరు నెలలకోసారి కొత్త కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తాం" అంటూ కూడా చెప్పుకున్నారు. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. తాజాగా 2.5 లక్షల కొత్త పింఛన్లను, సుమారు 58,000 రేషన్ కార్డులను మంజూరు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా వార్డు, గ్రామ సచివాలయాలకు కొత్త జాబితాలు అందాయి. అయితే వాటితో పాటు రద్దు చేసిన పింఛన్, కార్డు లబ్దిదారుల జాబితాలు కూడా అందాయి. వాటిని పరిశీలించినప్పుడు వార్డు సచివాలయాల పరిధిలో 15 శాతం మంది, గ్రామ సచివాలయాల పరిధిలో 10 శాతం మంది లబ్ధిదారుల పేర్లు రద్దు అయ్యాయని తేలుతోంది. అలా రాష్ట్ర వ్యాప్తంగా చూసినప్పుడు దాదాపు 4 లక్షల మంది పింఛను దారులు, 15 లక్షల మంది కార్డు దారులు ప్రభుత్వ సాయానికి దూరమవుతున్నారని స్పష్టమవుతోంది. జగన్ ప్రభుత్వం కొలువు దీరి ఇప్పటికి మూడున్నరేళ్లు దాటుతోంది. ఏరివేత కార్యక్రమం కానీ, అందుకు దీటైన నిబంధనల అమలు కానీ మొదట్లోనే జరగాల్సి ఉంది. ఇప్పుడు ఇన్నాళ్లుగా లేని అభ్యంతరాలు కొత్తగా ఎందుకు వచ్చాయనేదే ప్రధానమైన ప్రశ్నగా నిలుస్తోంది. గతంలో రాష్ట్రంలో 1.57 కోట్ల రేషన్ కార్డులుండేవి. జగన్ ప్రభుత్వం కొలువుదీరగానే దాదాపు 18 లక్షల రేషన్‌కార్డులను తొలగించారు. తిరిగి అంచెల వారీగా కొత్త బియ్యం కార్డులు జారీ చేయడంతో వాటి సంఖ్య ప్రస్తుతానికి 1.45 కోట్లుగా ఉంది. పింఛన్ల విషయానికి వస్తే ఏటా పింఛన్ మొత్తాన్ని పెంచుతామంటూ జగన్ చెప్పుకొచ్చారు. అలాగే రేపు రాబోయే జనవరి నుంచి పింఛన్ రూ.2500 నుంచి రూ.2750కి పెరగాల్సి ఉంటుంది. ఓ పక్క పింఛన్ పెరుగుతుందనే ఆనందంలో ఉన్న లక్షలాది లబ్ధిదారులకు ఇప్పుడు పింఛన్ల జాబితాలో కోతలు కలవరపెడుతున్నాయి. ఏదైనా సాయాన్ని పెంచాలంటే ఉన్న లబ్దిదారుల్లో కోత విధించడమే మార్గమనే పంథాలో ప్రభుత్వం సాగుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన జగన్ ప్రభుత్వం పైకి సాయం పెంచుతున్నట్టు ప్రకటనలు చేస్తూనే, ఏవేవో ఆంక్షలతో ఉన్న లబ్దిదారుల సంఖ్యను భారీగా తగ్గిస్తోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. చెప్పేదొకటి చేసేదొకటి అన్నట్టుగా సాగుతున్న జగన్ ప్రభుత్వ నిర్ణయంపై పింఛన్లు, కార్డులను కోల్పోయిన లబ్దిదారులు ఉద్యమిస్తున్న దృశ్యాలు, నిరసన ప్రదర్శనలకు దిగుతున్న సన్నివేశాలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తున్నాయి. లిపొంతన లేని నిబంధనలు.... కార్డులు, పింఛన్ల అమలుకు ప్రభుత్వం ఆరంచెల వడపోత విధానాన్ని అమలు చేస్తోంది. అందుకు కొన్ని ఆంక్షలు, నిబంధనలు సైతం విధించింది. ఉదాహరణకు లబ్ధిదారుల నివాస స్థలం 1000 చదరపు అడుగులకు మించి ఉండకూడదు. అలాగే నెలకు వాడే కరెంటు బిల్లు 300 రూపాయలకు మించి ఉండకూడదు. ఇంకా లబ్ధిదారుల కుటుంబంలో ఎవరూ పట్నంలో ఉద్యోగం చేస్తూ ఉండకూడదు. అలాగే కుటుంబంలో ఎవరూ సొంత కారు కలిగి ఉండకూడదు. ఆదాయపు పన్ను కట్టకూడదు. ఇలాంటి మరికొన్ని నిబంధనల నేపథ్యంలో వాలంటీర్లతో సర్వే జరిపించారు. ఆ సర్వే ఆధారంగా నోటీసులు జారీ చేసి కార్డులను, పింఛన్లను కూడా నిలిపివేశారు. అయితే ఆయా నిబంధనల నేపథ్యంలో వాస్తవిక పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో అనేక తప్పులు జరిగాయనే ఆరోపణలు



## ఎడిటోరియల్

ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. వాలంటీర్లు ఇష్టారాజ్యంగా వివరాలు నమోదు చేశారని, ప్రత్యర్థి పార్టీల సానుభూతి పరులని ఏమాత్రం అనుమానించినా తప్పుడు సమాచారంతో పేర్లు రద్దు చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇలాంటి అవకతవక సర్వేల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4 లక్షల మంది పింఛను దారులకు నోటీసులు జారీ చేశారు. కేవలం 15 రోజుల్లో వారి అర్హతను నిరూపించుకోకపోతే పింఛను రద్దు చేస్తామని చెప్పడంతో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వింతతవులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనల్లో ఉన్న లొసుగులను లబ్దిదారులు ప్రతి చోట ప్రశ్నిస్తున్నారు. ఉదాహరణకు చేనేత లబ్దిదారుల ఆవేదనను పరిశీలించినప్పుడు... ఒక మగ్గం ఉండాలంటేనే దాదాపు 600 చదరపు అడుగుల స్థలం అవసరం అవుతుంది. అలాంటప్పుడు వెయ్యి చదరపు అడుగులకు మించిన నివాసం ఉంటే ప్రభుత్వ సాయాన్ని రద్దు చేయడం ఎంత వరకు సమంజసమంటూ వాళ్లు ప్రశ్నిస్తున్నారు. అలాగే పేదవాళ్లు ఎలాగోలా డబ్బులు కూడదీసుకుని ఉన్న ఇంటిని డాబాగా మార్చుకుంటే, ఆ డాబా స్థలం వైశాల్యాన్ని కూడా అదనంగా కలిపి వెయ్యి చదరపు అడుగులకు మించిందంటూ లబ్దిని రద్దు చేశారనే ఆక్రోశనలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇక వృద్ధులు తమ కూతురి దగ్గరో, కొడుకు దగ్గరో ఉండడం సహజం. ప్రభుత్వ సాయం వారి మందులకు, ఖర్చులకు ఊతంగా నిలుస్తుంది. అయితే ఎవరి దగ్గరో ఉంటున్నారనే సాకుతో లబ్ధికి దూరం చేసిన ఉదాహరణలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. వృద్ధుల మనవడో, మనవరాలో పట్నంలో ఉద్యోగం చేస్తూ ఏదైనా వాహనం కొనుక్కున్నా, ఆ కుంటుంబంలోని వృద్ధుల పింఛన్ రద్దు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అవకతవకలుగా, తప్పుల తడకగా, మొక్కుబడిగా వాలంటీర్ల ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో నమోదైన వివరాలలో తప్పులను ఎత్తి చూపుతూ వాపోతున్న బాధితుల గోడు వినిపించుకునే నాధుడే కరువయ్యారు. కొందరికి విద్యుత్ మీటర్లు లేకపోయినా ఉన్నట్టు, ఆస్తులు లేకపోయినా ఉన్నట్టు కారణాలు చూపుతూ జారీ చేసిన నోటీసులను చూసి పేదలు గగ్గోలు పెడుతున్నారు. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలంలో కొందరు వృద్ధులకు ఒక్కొక్కరి పేరిట వేలాది భూములు ఉన్నట్టు నమోదు చేశారు. నిజానికి వారంతా ఎలాంటి ఆస్తులు లేని పేదవారే కావడం విచిత్రం. అలాగే పెనుకొండ ప్రాంతంలో రజక వృత్తిపై ఆధారపడిన రామక్క అనే పింఛనుదారుకి ఏకంగా 158 ఎకరాలు ఉన్నట్టు చూపారంటే... వాలంటీర్ల సర్వే ఎంత ఘోరంగా జరిగిందో అర్థమవుతోంది. ఆ వివరాలు చూపిస్తూ రామక్క పడుతున్న ఆవేదనను పట్టించుకునే వారెవరూ కనిపించడం లేదు. మీ తమ్ముడికి ఉద్యోగం ఉందంటూ ఓ వితంతువుకి పింఛన్ ఆపేశారు. మీ బంధువుల్లో ఒకరికి కారుందంటూ మరొకరికి రద్దు చేశారు. ఇలా ప్రతి గ్రామం పరిధిలోను పింఛన్లు కానీ, రేషన్ కార్డులు కానీ కోల్పోయిన బాధితులలో అత్యధికుల వివరాలలో తప్పులు దొర్లాయని క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే ఎవరికైనా తెలుస్తుంది. అయితే ఈ అభ్యంతరాలేమీ పట్టించుకోకుండా జగన్ ప్రభుత్వం మొండిగా ముందుకు సాగుతోంది. లిఆర్థిక సంక్షోభమే అసలు కారణం....

రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందనేది కాదనలేని వాస్తవం. ఎక్కడ ఎలాంటి వెసులుబాట్లు ఉన్నా వాటన్నింటినీ ఉపయోగించుకుని అందిన చోటల్లా లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు తెస్తేనే జీతాలు కానీ, పింఛన్లు కానీ, సంక్షేమ పథకాలు కానీ కొనసాగించలేని పరిస్థితిలో జగన్ ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో పింఛన్ల మొత్తాన్ని పెంచాలన్నా, కొత్త పింఛన్లు ఇవ్వాలన్నా, కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలన్నా ప్రభుత్వం ముందు ఉన్న మార్గం ఒక్కటే.

ఏదో సాకు చూపించి లబ్దిదారుల సంఖ్యను తగ్గించడమే. ప్రస్తుతం ప్రభుత్వం అదే చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. "మాది సంక్షేమ ప్రభుత్వం" అంటూ పదే పదే ప్రచారం చేసుకునే జగన్ ప్రభుత్వం ఇప్పుడు "సంక్షోభాల ప్రభుత్వం"గా మారిందనే విమర్శలు అన్నివర్గాల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

# వంగవీటి మోహన్ రంగా పేరు మీద స్మృతి వనం, ఒక పథకానికి ఏర్పాటు చేయాలి

- రంగా కుటుంబంపై వివక్ష చూపుతున్న సీఎం జగన్.
- రాధాకృష్ణని రాజకీయంగా ఉపయోగించుకుని వదిలేసినప్పుడు, రెక్కీ నిర్వహించినప్పుడు ల కొడాలి నాని లాంటి వైసిపి నాయకులు ఎందుకు అండగా నిలవలేదు.
- రాజకీయ లబ్ధి కోసమే ఊసరవెల్లి ప్రకటనలు నేడు వైసిపి నాయకులు చేస్తున్నారు.
- వెల్లంపల్లి శ్రీనివాస్ తడిగుడ్డ లేకుండా గొంతులు కోసే వ్యక్తి



**విజయవాడ, (జనస్వరం) :** వంగవీటి మోహన్ రంగా 34వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్, బందర్ రోడ్ లోని రంగా విగ్రహానికి వంగవీటి రాధాకృష్ణతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రంగా మరణించిన 34 సంవత్సరాల తర్వాత కూడా కోట్లాదిమంది హృదయాల్లో నేటికీ కొలువై ఉన్నారని బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని, ఇల్ల పట్టాల కోసం లాకప్ దత్తుల పైన అలుపెరగని ఉద్యమలు చేసినందువల్లే నేటికీ వారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలబడ్డారని రంగా పేరు తలవకుండా రాష్ట్రంలో ఏ ఒక్క నాయకుడికి విజయం సాధ్యపడదని రంగా పేరును ఒక జిల్లాకు ప్రకటించాలని కోరిన సీఎం జగన్, రంగా కుటుంబం పై వివక్ష చూపారని ఎన్నికలకు ముందు రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, నేడు అవసరం తీరాక కనీస స్పందన లేదన్నారు. నిజంగా జగన్ కి చిత్తశుద్ధి ఉంటే విజయవాడ నగరంలో వంగవీటి మోహన్ రంగా స్మృతి ఇవ్వడం ఏర్పాటుతో పాటు ఏదో ఒక పథకానికి వారి పేర్లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొంతమంది వైయస ఆర్సీపీ నాయకులు రాధాకృష్ణ మంచితనాన్ని ఆసరాగా తీసుకొని రాబోయే ఎన్నికల్లో లబ్ది పొందాలని రాధాకృష్ణ కోరుకుంటే పదవులు డబ్బు వారి వెనక నడిచి వస్తాయని రాజకీయ లబ్ధి పొందేలా మాట్లాడుతున్నారని, మరి 9 సంవత్సరాలు పాటు వైఎస్సార్సీపీకి సేవ చేస్తే 2019లో రాధాకృష్ణకి అసెంబ్లీ సీటు కేటాయించనప్పుడు కొడాలి నాని లాంటి నాయకులు ఏమయ్యారని, 2022లో రెక్కీ నిర్వహించినప్పుడు కనీసం స్పందించని ఈ నాయకులు నేడు రాజకీయంగా లబ్ధి పొందేందుకే మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని, ఇటువంటివారిని వంగవీటి రంగా అభిమానులు అనుచరులు, అదే విధంగా రాధాకృష్ణ అభిమానులు ఇటువంటి ఊసరవెల్లి నాయకులకి రాబోయే ఎన్నికల్లో తప్పక బుద్ధి చెప్పి తీరుతారన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీ తరఫున ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా వివిధ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్న పోతిన వెంకట మహేష్.

**నెహ్రూ బొమ్మ సెంటర్‌లో..**

51వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్, పోతిన శివ వెంకటేశ్వర్ల ఆధ్వ ర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 750 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నెహ్రూ బొమ్మ సెంటర్లో 2020 సంవత్సరంలో రంగా వర్ధంతి కార్యక్రమాన్ని చేయనివ్వకుండా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అనేక ఇబ్బందులకు గురి చేశారని నేడు ఎన్నికలు సమీపిస్తున్నందున రంగా విగ్రహానికి పూలమాలలు వేసి రాజకీయ లబ్ధి పొందాలని డ్రామాలాడుతున్నారని, అదేవిధంగా రాధాకృష్ణపై రెక్కీ నిర్వహించిన వ్యక్తులకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన దుర్మార్గుడని ఇటువంటి వ్యక్తులను రాజకీయాల నుండి పూర్తిగా సమాజం నిర్మూలించకపోతే తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర కాపు సంఘం అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు అడ్డూరి శ్రీరామ్, జనసేనపార్టీ నాయకులు పులి చేరి రమేష్, స్టాలిన్ శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతిన బేస్ కంటేశ్వరుడు, బిజెపి నాయకులు బాగవల్లి శ్రీధర్ బీసీ నాయకులు పట్నాల హరిబాబు, తాత్రాజుల నరేష్, డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాసరావు, షేక్ అమీర్ భాష, తిరుపతి సురేష్, ఆకుల రవిశంకర్, బుద్ధన ప్రసాద్ ప్రముఖ న్యాయవాది పెళ్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**48వ డివిజన్‌లో..**

చిట్టినగర్ సెంటర్ వద్ద 48వ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 300 మందికి ఆపిల్ ఆరెంజ్ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేవిన నాగరాజు, పల్లి శెట్టి ఉమా, తమ్మిన రఘు, సాంబ, నాగరాజు, చిన్న, నాని తదితరులు పాల్గొన్నారు.

**చెరువు సెంటర్ వద్ద 44వ డివిజన్ లో..**

డివిజన్ అధ్యక్షులు మల్లెపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 250 మంది పేదలకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెపు సురేష్, గంజి పవన్, తోట కోటి, స్టాలిన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కుమ్మరిపాలెం సెంటర్ వద్ద 38 మరియు 39వ డివిజన్‌లో..**

డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్, ఏలూరు సాయి శరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 300 మంది పేదలకు యాపిల్ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్ను. శంకర్, దారా. రాము, భరత్, నాని, తదితరులు పాల్గొన్నారు.

**47 డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో..**

డివిజన్ పార్టీ కార్యాలయంలో వంగవీటి రంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ వంగవీటి రంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. ఆయన 7 ఏళ్ల రాజకీయ జీవితంలోనే ఎంతో ఎత్తు ఎదిగి, ప్రజలకు చేరువ అయ్యారని తెలియజేశారు. ప్రజలకు మంచి చేస్తే ఏళ్లు గడిచినా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని తెలిపారు.

## మూగ, బధిర పిల్లలతో క్రిస్మస్ వేడుకలు

**దెందులూరు (జనస్వరం) :** జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి డా. వడ్లపట్ల సాయి శరత్ మూగ, బధిర చిన్నారులతో పెదవేగి మండలంలో క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాప కార్యాలని గ్రహించి పశ్చాత్తాపం చెందడం క్రైస్తవ విశ్వాసానికి కేంద్ర బిందువు అని, అటువంటి పశ్చాత్తాపం అవసరం లేని పాపం ఎరుగుని మూగ, బధిర చిన్నారులతో కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నానన్నారు. అనంతరం పిల్లలకి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.



## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా

**సత్తెనపల్లి జనసేన నాయకులు**



**సత్తెనపల్లి, (జనస్వరం) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో మొదటగా మాదల గ్రామం జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా అప్పారావు పాల్గొని రంగా విగ్రహానికి నివాళ్లులర్పించి వారి ఆశయాలను జనసేనతో సాధ్యమని తెలియచేశారు. తదుపరి రుద్రవరం గ్రామం, బ్రుగభండ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సత్తెనపల్లి పట్టణం వడ్డవల్లిలో రంగా అబిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పూల మాలలతో నివాళులర్పించి రంగా బలహీన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగం చరిత్ర ఎన్నటికీ మరువదని ఆయన ఆశయాలకై జనసేన పోరాడుతుందని కొనియాడారు. అనంతరం రాజుపాలెం మండలంలో రంగా అబిమానుల ఆహ్వానం మేరకు అబిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన త్యాగాలను, ధైర్య సాహసాలను ప్రత్యర్ధి పార్టీలపై ఆయన చేసిన పోరాటాలను కొనియాడుతూ రాజకీయాలలో ఆయన ప్రస్థానం తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేశారు. నకరికల్లు మండల కుంకులగుంట, చేజర్ల గ్రామాలలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని రంగా ఒక్క కులానికి మాత్రమే నాయకుడు కాదు అన్ని వర్గాల వారికి ఆయన ఒక స్పూర్తి దాయకం, అన్ని వర్గాలవారి గుండెల్లో ఆయన స్థానం చిర స్మరణీయం అని, రంగా పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబ శివరావు, ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్, సత్తెనపల్లి రూరల్ మండలాధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరావు, రాజు పాలెం మండలం అధ్యక్షులు తోట నరసయ్య, నకరికల్లు మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మీ, నకరికల్లు మండ లం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి, నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, ముప్పల మండలం వైస్ ప్రెసిడెంట్, షేక్ గౌస్, రాజుపాలెం మండలం వైస్ ప్రెసిడెంట్, బత్తుల హనుమంతరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, నాగభూషణం, దూళిపాళ్ల మాజీ సర్పంచ్ చిలక సత్యం, షేక్ జాన్ పీరా, తూలవా సీతయ్య, కేదారి రమేష్ రామి శెట్టి సన్నీ, పసుపులేటి మురళి, ఛాతికిల ఏడుకొండలు, స్వరూపు, సైదా మస్తాన్, పెద్ద ఎత్తున జనసైనికులు రంగాకి నివాళులర్పించారు.

# నారీస్వరం

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఒక సంవత్సరం గడిచి ఇంకో సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న వేళ.. అందరి మనసుల ఉత్సాహ వేళ... నడిచి వస్తున్న నవ వసంత పు రంగుల హేళ.. ఒక్కో వసంతం ఆరు ఋతువులని, మూడు కాలాలని తనలో కలుపుకొని, కష్ట, నష్టాలు, ఆనంద, సంబురాల జ్ఞాపకాలను మోసు కుంటూ దాటేస్తోంది. పాత ఏడు పోయి కొత్త ఏడు లో అడుగుపెడుతున్న మనం జనసేన పార్టీ దాటినా కష్టాలు, చేసిన ప్రజోపయోగ కార్యక్రమాలు మననం చేసుకుందాం. 2014 ఆవిర్భావం నాటి నుండి ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం అధికారం అనే ఆనవాలు వద్దనుకుని, తన స్థోమతలతో కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వాలకు భేషరతుగా మద్దతు ఇచ్చి తన స్థాయిని పెంచుకున్న పార్టీ జనసేన. 2019 ఓటమి నేర్పిన ఓరిమితో నవశకపు రాజకీయానికి బలమైన పునాదులు వేసుకుంటూ, ఆరంభ శూరత్వానికి దూరంగా అంచెలు అంచెలుగా ఎదుగుతూ నేడు అద్వితీయ శక్తిగా నిలిచింది. పవర్ స్టార్ అనే పదం మర్చిపోయి ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ అనే స్థాయికి ఎదిగాడు ఆ ఆశయాల శిఖరం. నిజంగా ఇది సామాన్యులకు వరంగా పుట్టిన ఒక రాజకీయ పార్టీ జనాలని దోపిడీ చేసే పార్టీల బారి నుండి ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ గా ఎటు వైపు చూసినా ఒకే ఒక్క నాయకుడు ఆశా కిరణంలా కనపడుతున్నాడు. రాజకీయ అనుభవం ఉండి అవినీతి కి అడ్రెస్ గా మారిన నాయకుల కన్నా, అక్రమ ఆస్తులు కేసుల్లో కోర్టు ఇచ్చిన బెయిల్ పై ఎన్నికల్లో గెలిచి అధికారం వెలగబెడుతున్న అసమర్థ ముఖ్యమంత్రి కన్నా నిండైన మనసున్న మెండైన నాయకుడు పవన్ కళ్యాణ్. నాలుగేళ్ళ కాలం వృధా చేస్తూ వ్యక్తి గత దూషణలు చేసే ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ఎన్నో పరిష్కారం లేని సమస్యలు, చేజారిపోయిన ప్రత్యేక హెరీదా తేలేరు అమలు చేయలేని వాగ్దానాలు, భూమాతను దోచేస్తున్న కబ్జాకోరులు, కాలెండర్ మారుతున్నా జాడ లేని జాబ్ క్యాలెండర్, కుంటు పడిన వైద్యం, మాతృ భాషకు దూరంగా విద్య, రహదారులన్నీ అస్తవ్యస్తం, రక్షణ లేని మహిళాలోకం, అప్పుల్లో ఆధిక్యం, అభివృద్ధిలో అత్యల్పం, ఉపాధికి దూరం, అవినీతికి మార్గం వెరసి అట్టడుగున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఒక్కటా, రెండా చెప్పుకోవటానికే చేసిన అప్పులంత చిట్టా అంత ఉంది సమస్యల చిట్టా "అమ్మ పెట్టదు, అడుక్కోని తిననీయదు" అని రైతాంగానికి సాయం అందించేది అంతంత మాత్రం కౌలు రైతుల గోస పట్టనే పట్టదు జనసేన పార్టీ చేస్తున్న ఆర్థిక సాయానికి కూడా వంకర పేర్లు, విచిత్రపు మాటలు, ఇటువంటి అబద్ధపు, మోసపు దోపిడీ, అవినీతి అరచకపు పాలన అంతమవ్వాలి, ప్రజా క్షేమం ప్రతి క్షణం కాంక్షించే జనసేన పార్టీ కి భవిష్యత్తు లో అధికారం చేపట్టాలి.

**సర్వే జనా సుఖినోభవంతు**




ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో శుభాలు కలుగచేయలని కోరుకు ంటూ, జనసైనికులకు, వీర మహిళలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– నారీస్వరం

# వైసిపి మహిళా నోటి పొగరు మంత్రి రోజా.. నోరు అదుపులో పెట్టుకో

**గునుకుల కిషోర్**

**నెల్లూరు (జనస్వరం) :** వైసీపీ మంత్రి రోజా వ్యాఖ్యలను ఖండిస్తూ జనసేన పార్టీ తరఫున గునుకుల కిషోర్ తన కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకపు సింహాసనమున శునకమును కూర్చుండబెట్టిన వెనకటి బుద్దేల మారు వినురా సుమితి..వేమన అన్నట్టుగా హెూదాకి మంత్రి అయినా నోరు మాత్రం కంపు.. రాష్ట్రస్థాయిలో మహిళా మంత్రిగా పదవిలో ఉన్న ఈమే నోటి నుంచి అలగా జనం, సంకర జాతి అనే మాటలు అనే మాటలు రావడం సిగ్గుచేటన్నారు. మార్చి మార్చి జెండాలు మోయడం గురించి నీవే చెప్పాలి ఎంత ప్యాకేజీ తీసుకొని తెలుగుదేశం నుంచి వైసీపీకి వచ్చావో వివరించాలి. జగన్ తండ్రిని నోటికొచ్చినట్లు దుర్భాషలాడినప్పుడు ఎంత ప్యాకేజీ ముట్టింది. ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి వచ్చినప్పుడు బాబుని తిట్టేనప్పుడు ఎంత ప్యాకేజీ ముట్టింది. మీ నియోజకవర్గంలో ప్రజలంతా పట్టిన పీడ ఎప్పుడు విరగడవుతుందా అని ఎదురు చూస్తున్నారు. నీ ఐరన్ లెగ్గు మహిమ వైఎస్సార్సీపి పూర్తిగా పతనమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. మీ హెూదాలో నోటి నుంచి బూతులు తిడుతూ సభ్యసమాజానికి ఏం సమాచారం ఇస్తున్నారు. మీ నాయకుని




నమ్ముకున్నందుకు రానున్న రోజుల్లో మీరు అనుభవించాల్సిన శిక్షలు చాలానే ఉన్నాయి. అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతున్న మా నాయకుడు పవన్ కళ్యాణ్‌ని వారిని అనుసరిస్తున్న జన సైనికులను విమర్శించే స్థాయిని మీకు లేదు. బీరు బిర్యాని కి వచ్చే విలువలు లేని మనుషులు కాదు మా జనసైనికులు సమాజంలో మార్పు కోసం సైనికులుగా ముందుకు వస్తున్న మా జన సైనికులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం. నీకో ధర్మం పక్కోడికి ఒక ధర్మమా నిన్ను అంటే ఎంత బాధ పడుతున్నావు పక్కవాళ్లు కూడా అంతే నీకు తెలుసుకుంటే మంచిది. నోటికి ఎంత మాట వస్తే అంత మాట అంటే ఎవరో ఒకరు రాలగొట్టి చేతిలో పెడతారు. ఎవరో సోషల్ మీడియాలో ఏదో పెట్టారని ఏడ్చే నీకు నీకు సాటి మనిషి బాధ అర్థం కాని అహంకారివి. సొంత ఎమ్మెల్యేలే మీ ప్రభుత్వం పట్ల అసహనంగా ఉన్న పరిస్థితుల్లో మీ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ప్రజలందరూ ఆలోచించి ఈ నోటి మంత్రులకు అందరికీ సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉందన్నారు. సమ సమాజం స్థాపించాలంటే జనసేన పార్టీకి పవన్ కళ్యాణ్‌కి ఒక అవకాశం ఇవ్వాల్సిందిగా తెలిపారు. కోతి చేష్టలు.. మన యూట్యూబ్‌లో ఫేమస్ అయిన ఒక వీడియో చూసినట్లయితే పులికి దొరక్కుండా ఒక కోతి విసిగిస్తూ సంబరపడుతుంది దాన్ని చూసి కోతిది గొప్పది అనుకున్న వాళ్లు తెలివి తక్కువ వారు అని అనుకోవచ్చు. వై సి పి వారి పరిస్థితి కూడా అలానే ఉంది. చిల్లర మాటలు మాట్లాడి మా వారివి అల్లరి చేస్తున్నారని లో అర్థం లేదు. గతంలో వైజాగ్ లో మిడిల్ ఫింగర్ కూడా చూపించారు దానికి అర్థం ఏంటో కూడా తెలుపగలరు. మేమేమీ ఎస్సీ, ఎస్టీలం కాదు అనే అహంభంతో మాట్లాడారు ఇప్పుడేం ఎలక్షన్లు కాదు ప్రజలందరిని కలవాల్సిన అవసరం లేదు అని కూడా అన్నారు. మీడియాలో ప్రచారం అయింది. మీ వికృతి చేష్టలు ప్రజలు గమనిస్తున్నారు అభివృద్ధిని మరిచి ప్రతిపక్షాల మీద విర్రవవగుతున్న మీకు సరైన సమాధానం చెబుతారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌తో పాటు నగర కార్యదర్శి కృష్ణవేణి, ఉమాదేవి వీర మహిళ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి

- వికలాంగుల హక్కుల పోరాట సమితి ధర్నాకు జనసేన నాయకుల మద్దతు
- తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్
- దివ్యాంగులకు న్యాయం జరిగేవరకు జనసేన అండగా నిలుస్తుందని వెల్లడి
- జనసేన నాయకులు గురాన అయ్యలు

**విజయనగరం (జనస్వరం) :** జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కళ్యాణం పైడి నాయుడు ఆధ్వర్యంలో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కలక్టరేట్ ఎదుట చేస్తున్న ధర్నాకు మద్దతుగా జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకులు గురాన అయ్యలు మీడియాతో మాట్లాడుతూ దివ్యాంగులకు తొలగించిన పెన్షన్లు తక్షణమే పునరుద్ధరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి, ఎలాగూ ప్రజలకు న్యాయం చేయట్లేదని,కనీసం దైవ సమానులైన దివ్యాంగులకు వాళ్ళ హక్కుల కోరికలైన సదరం సర్టిఫికెట్ ను ఆధారం చేసుకుని మాత్రమే పింఛన్లు ఇవ్వాలని, ఏ ఇతరకారణాల వలనా వాటిని తొలగించకూడదని, పద్దెనిమిదేళ్లు పైబడిన దివ్యాంగులకు ప్రత్యేకమైన వ్యక్తిగత రేషన్ కార్డులను జారీ చేయాలని,దివ్యాంగులను వారి కుటుంబీకుల హౌస్ మాపింగ్ వెంటనే తొలగించాలని,వారి కుటుంబాల్లో ఉద్యోగస్తులు లేక నాలుగు చక్రాలు వాహనాలు ఉన్నాయని పెన్షన్లు తొలగించిన వారందరి పెన్షన్లను వెంటనే తిరిగి పునరుద్దించాలని,వికలాంగుల పెన్షన్ మూడువేల రూపాయలనుండి, ఆరువేలకు పెంచాలని,వికలాంగుల చట్టం 2016 ను వెంటనే అమలు చేయాలని,కళ్యాణ మస్తు పథకం క్రింద దివ్యాంగులకు ఇచ్చే



రూ.1,50,000 ఈ పథకం జి.ఓలో పదవ తరగతిని మినహాయింపు చేయాలని, మోటార్ వాహనాలను నిరంతర ప్రక్రియగా చేసి అర్హులైన వారందరికీ ఇవ్వాలని, ఈ ప్రధకం జి.ఓ లోకూడా పదవ తరగతి ను మినయించాలని, ప్రభుత్వం దివ్యాంగులకు ప్రస్తుతం ఇవ్వబోయే స్కూటీలు సంబంధించిన నియోజక వర్గాల వారిగా సెలక్షన్ లిస్టు వెబ్ సైట్ లో కానీ వికలాంగుల సంక్షేమ శాఖ నోటీసు బోర్డులో వెంటనే పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజానీకానికి ఇబ్బందులు పెడుతుండడంతో పాటు, దివ్యాంగుల పొట్టమీద కొట్టడాన్ని భగవంతుడు క్షమించడని, కనీసం దివ్యాంగుల కార్పొరేషన్ చైర్పర్సన్ ముంతాజ్ పటాన్ కార్పొరేషన్ చైర్పర్సన్ గా బాధ్యతలు తీసుకున్నా.. దివ్యాంగులకంటూ ఎటువంటి న్యాయం చేయలేదని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం వీరి గోడును ఆలకించి,దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు. లేదంటే జనసేన పార్టీ తరుపున,రాజకీయ,ప్రజా సంఘాలను కలుపుకుని దివ్యాంగులకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), ఎంటి రాజేష్ పాల్గొన్నారు.

## పింఛన్లు తొలగించేందుకు మనసెలా వచ్చింది జగన్ రెడ్డి ??

**పాలవలస యశస్వి**

**విజయనగరం (జనస్వరం) :** ప్రజలకు ఏ కష్టం వచ్చినా జనసేన పోరాడుతుంది అందుకే పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు. జగన్ సీఎంగా ప్రజలకు కష్టాలు కన్నీళ్లే మిగిల్చారు, పింఛన్లను దౌర్జన్యంగా తొలగించారు, జగన్ కలెక్టర్లను తిట్టాలని కార్యక్రమం మొదలుపెట్టాలని చెప్పటం దుర్మార్గం, మీరు రాజకియాలకు ఆనర్హులు, ప్రజలకు ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ ముందుండి పోరాడుతుందని అందుకే మా పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలవలస యశస్వి అన్నారు. ఆమె మాట్లాడుతూ యువత జనసేన




పార్టీని ఆదరించడం సంతోషంగా ఉందన్నారు. జగన్ సీఎం అయినప్పటి నుంచి ప్రజలకు కష్టాలు కన్నీళ్లే మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అవ్వతాతల పింఛన్లు, వితంతువుల పింఛన్లు, దివ్యాంగులు పించన్లను తొలగించడానికి జగన్‌కు మనసెలా వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం పింఛన్లను దౌర్జన్యంగా తొలగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల పింఛన్లు తొలగించి నేతలు రాజకియాల్లో ఎలా ఉండగలుగుతున్నారని ప్రశ్నించారు. అంత మంది పింఛన్లను తొలగించి ఏ విధంగా గడపగడపకు వెళ్తున్నారని నిలదీశారు. అర్హులకు పింఛన్ ఇచ్చేంత వరకు జనసేన పార్టీ పోరాడుతూనే ఉంటుందని అవసరమైతే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈరోజు విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జనసేన పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ గణపతి రావుకి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ మాతా గాయత్రి, జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన, దంతులూరి రామచంద్ర రాజు, మోపాడా అనిల్, మజ్జి శంకర్, రవిరజు చౌదరి, హుస్సేన్ ఖాన్, వాసు, సూర్యారావు, అప్పలనాయుడు, జన సైనికులు పాల్గొన్నారు.

## కేతనకొండ గ్రామంలో జనసేన రచ్చబండ



**ఇబ్రహీంపట్నం, (జనస్వరం) :** మండలం కేతనకొండ గ్రామంలో జనసేనపార్టీ రచ్చబండ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని మైలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధికి తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ జనసేన ప్రభుత్వం స్థాపిస్తే తాము చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూనే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. జనసేన రచ్చబండ కార్యక్రమం ద్వారా గ్రామ జనసేన కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెంపొందించుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి తేజ, గ్రామ జనసేన పార్టీ నాయకులు కొమ్మూరు వెంకటస్వామి, కొమ్మూరి హనుమంతరావు, కాకాల అశోక్, ప్రవీణ్, బాల, ఆశిష్, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి పలువురు చేరిక

**చంద్రగిరి, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యర్రావారిపాళెం మండలం, ఉదయమాణిక్యం పంచాయితీ పరిధిలోని కోరువాండ్ల పల్లెలో పార్టీ జిల్లా కార్యదర్శి దేవరా మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేద రైతులకు వ్యవసాయ సామాగ్రి, వాటర్ ట్యాంకర్ అందచేశారు. అనంతరం ఉదయమాణిక్యం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు మురళీ ఆధ్వర్యంలో ఎరుకలపల్లికి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. దేవర మనోహర్ వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చంద్రగిరి నియోజకవర్గంలో భవిష్యత్తులో మరిన్ని చేరికలు ఉండబోతున్నాయని ఈ సందర్భంగా మనోహర్ దేవరా స్పష్టం చేశారు.



# పవనన్న జెండా పల్లె పల్లె ఎగరాలి : వంగ లక్ష్మణ్ గౌడ్



**నాగర్ కర్నూలు (జనస్వరం) :** పవనన్న జెండా పల్లె పల్లె ఎగరాలని జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం పవన్ కళ్యాణ్ కు చెందిన జనసేన మొదటి భాగం పాదయాత్ర తెలకపల్లి మండలం కార్వంగలో ప్రారంభించారు. ఈ సందర్బంగా జనసేన పార్టీ రాష్ట యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ కు మాట్లా డుతూ పల్లె పల్లెలో ఎగరాలి పవనన్న జెండా కడప కడపను తాకాలన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ పాద యాత్ర ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలవుతు న్నాయా అంటూ ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకు న్నారు. రెండు పడకల గదుల నిర్మాణం దళిత బం ధు పింఛన్లు రేషన్ కార్డులు ఏ మేరకు వస్తున్నా యని ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథ కం అమలు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గ్రామాల్లో కనీస వసతులు లేవని మురుగునీరు ఏరులై పారుతున్నదని మల్టీ వర్కర్లు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని వారు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అర్హులైన వారికి పింఛన్లు అందడం లేదని పింఛన్లు మంజూరైన బ్యాంకు ఖాతాలు తప్పుగా ఉండటం వల్ల డబ్బులు రావడం లేదని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కారు వంగ నుండి నందిపేట గ్రామానికి నుండి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు పూర్తిగా ఇబ్బందులు పడుతు న్నారు. వర్షాకాలం వస్తే రెండు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోతాయి నందిపేట నుండి కారణం గా వచ్చే విద్యార్థులు బడులు మానేసి పరిస్థితులు నెలకొంటాయి. పాదయాత్ర సందర్భంగా మా నమస్యలను ప్రభుత్వం దుస్థితికి వచ్చాయన్నారు. అంతముందు కారువంగ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు గోపాస్ కుర్మన్న గోపాస్ రమేష్, నారముళ్ళ రవీందర్, కోడిగ, సాయి కుమార్, బోట్కరమేష్ సూర్య, హారి నాయక్, రాజు నాయక్, శివ, భాస్కర్, తాడుర్ మండల నాయకులు, బిజిన పల్లి మండల నాయకులు, నాగర్ కర్నూల్ మండల నాయకులు, తిమ్మాజీపేట మండల నాయకులు, జనసేన వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ నూతన సంవత్సర కానుకగా పింఛన్ల తీసివేత : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజక వర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వి రామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 223వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ మసీదు సెం టర్ వీధి ప్రాంతాలలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఇంటికి తిరుగుతున్నా పింఛన్లు తీసేసారని, పథకాలు కోసేసారని చెప్తున్నారని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఈ ఏరివేతలు చేస్తున్నట్లుగా ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం వంటి వాటికి, ప్రభుత్వ ఉద్యోగులకు నెల నెలా జీతా లు ఇచ్చేందుకు నిధులు లేకుండా ఖాజానను ఊడ్చేశారని, ఇప్పుడు పథకాలు, పింఛన్ల వంతు వచ్చిందని దుయ్యబట్టారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆనందంగా పండుగ జరుపుకోవాల్సిన బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేకమంది నేడు తమ పింఛన్ ఎత్తేసారని ఆవేదనతో తమ వద్ద వాపోతున్నార న్నారు. రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి జరిగి, ప్రజా సంక్షేమం అర్హులందరికీ చేరాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావా లని, ప్రజలందరి ఆశీస్సులతో ఆ రోజు ఎంతో దూరంలో లేదని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంగవీటి వర్ధంతి



**వీరఘట్టం, (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గ జనసేనపార్టీ తరుపున వీర ఘట్టం మండలం కేంద్రం లో బడుగు బలహీన వర్గా ల ఆశాజ్యోతి, పేదల హక్కుల కోసం పోరా డుతూ ప్రాణాలు అర్పించిన మహోన్నతమైన నాయ కుడు, పోరాట యోధుడు వంగవీటి మోహన్ రంగా 34 వ వర్ధంతి సందర్భం గా పాలకొండ నియోజక వర్గం వీరఘట్టం మండలం జనసేనపార్టీ ఆధ్వ ర్యంలో వంగవీటి మోహన్ రంగా చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది. జనసేన జానీ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా గొప్ప పోరాటయోధుడు, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నేటికి ప్రజల హృదయల్లో కొలువున్నారు. రంగా ఆశయ సాధన జరిగేది జనసేన పార్టీతో నేనని అని జనసేన జానీ అన్నారు. మత్స పుండరీకం మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ లో అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహావ్యక్తి వంగవీటి మోహన్ రంగా అని, కొంతమంది రాజకీయ లబ్ధికోసం రంగా హత్య చేయించారు. ఇటువంటి మహానాయకుడిని స్మరించుకోని ఆయన ఆశయానికి అనుగుణంగా మనంకూడా అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వావిలపల్లి నాగభూషన్, కర్ణేన సాయి పవన్, దత్తి. గోపాల్ తదితర జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## KNOW MY CONSTITUENCYలో భాగంగా వినుత కోటా పర్యటన



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** KNOW MY CONSTITUENCY కార్యక్రమం లో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా గారు ఈరోజు ఏర్పేడు మండలం, రాజుల పాళెము పంచాయతీ లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా ప్రభుత్వం నుండి కట్టిస్తామన్న ఇళ్లు 2 సం. అయినా కాంట్రాక్టర్లకు అప్పగించి మొండి గోడలు స్థాయిలో అసంపూర్తిగా ఉంది, సచివాలయం బిల్డింగ్ అసం పూర్తిగా ఉంది, రైతు బరోసా కేంద్రం అసంపూర్తిగా ఉంది, డ్రైనేజీ కాలువలు లేవు, స్ట్రీట్ లైట్లు లేవు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేలా జనసేన పార్టీ తరఫున ప్రయత్నిస్తామని గ్రామస్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు నితీష్ కుమార్, గురు ప్రసాద్, పవన్, బాలాజీ, వెంకటరమణ, చంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా వర్ధంతి నివాళులు

**నెల్లూరు ( జనస్వరం) :** స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతిని నెల్లూరు సుబేదార్ పేట వద్ద గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎవడి దయా దాక్షిణ్యాల కింద బతకాల్సిన అవసరం లేదు. మనం ఎవరికీ పుట్టలేదు ఎవడి కాళ్ళ మీద వాళ్ళు నిలబడు తున్నామన్నారు. ధైర్యంగా బ్రతకండి అని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి భూత భవిష్యత్ వర్తమాన కాలానికి తిరుగులేని ఆదర్శ నాయకుడుగా ఎదిగిన వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పిస్తున్నామన్నారు. అధికార మదంతో విర్రవీగుతున్న కొన్ని కుటుంబాలకు సమాధానం చెప్పగలిగిన మొనగాడు జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఒక్కరే జోహర్ వంగవీటి మోహన రంగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాయకులు గాదిరాజు అశోక్, కెఆర్పిఆర్ ఓ పసుపర్తి కిషోర్ భవిశెట్టి కిషోర్, గునుకుల కిషోర్, భక్తవత్సలం, సుధామాధవ్, వంశీ, రఘు, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర మహాసభలు పాల్గొన్న తుమ్మగంటి వంశీ




**కర్నూలు (జనస్వరం) :** కర్నూలు జిల్లాలో జరిగినటువంటి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర మహాసభలలో అంబేడ్కర్ విశ్వవిద్యాలయం అధ్యక్షులు, భాగ్ కన్వీనర్ తుమ్మగంటి వంశీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడుగా ఎన్నికవడం జరిగింది. ఈ సభలో వంశీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు జీవిత లతో అడుకోవద్దని చెప్పారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలు అధికార పార్టీ కార్యాలయాలుగా మార్చుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ నీ డ్రగ్స్ అడ్డాగా మార్చారని విమర్శ చేశారు. మీరు అధికారంలోకి రావడానికి ముద్దులు పెట్టా రు, ఇప్పుడు ప్రజల వీపులపై గుద్దులు గుద్దుతున్నారు అని విమర్శ చేశారు. ఈ అవకాశం ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య వచ్చిన ఎబివిపి అండగా ఉంటుంది అని చెప్పారు.

## అవ్వ, తాతల పెన్షన్ల కోతలో నిమగ్నమైన సీఎం రామ శ్రీనివాస్



**రాజంపేట (జనస్వరం) :** రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసి అవ్వ, తాతల పెన్షన్ల కోతలో నిమగ్నమైన సీఎం జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించిన రామ శ్రీనివాస్. అన్నమయ్య జిల్లా కేంద్రం నుండి రాయచోటి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మూడున్నర సంవత్సరాల కాలం అవుతున్నా ప్రజా అవసరాలను, ప్రజాసంక్షేమ, ప్రజాశ్రేయస్సును పక్కన పెట్టారన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర అభివృ ద్ధిని మరిచి అవ్వ, తాతల పెన్షన్ల కోతలో నిమగ్నమైన సీఎం జగన్మోహన్ రెడ్డి, మీరు ప్రజలను ముఖ్యంగా వృద్ధుల, వితంతువుల పెన్షన్లు తీసివేయడం వారికి నోటీసు ఇవ్వడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ముఖ్యంగా వృద్ధులు వితంతువులు వారికి ఏ ఆసరా లేక ఈ పెన్షన్ పైన ఆధారపడి ఉన్నారు. అటు వంటి వారికి మీరు ప్రభుత్వం తరపు నుంచి నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సబబు అని జనసేన తరఫున మేం ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ నోటీసులు వెనక్కి తీసుకోకపోతే మేము పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కావున మీరు తక్షణమే ఈ నోటీసులపైన వివరణ ఇవ్వాల్సి ఉంది. ఇన్ని నెలలుగా పెన్షన్లు తీసుకుంటున్న వారు ఇప్పుడే ఎలా అనర్హుల య్యారని జనసేన తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామశ్రీని వాస్, జిల్లా జనసేన కార్యక్రమాల సభ్యులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

## నమ్మించి రైతులను మోసం చేసిన జగన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం (జనస్వరం) :** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లా డుతూ ముదిగుబ్బ మండలంలో పర్యటించి రైతుల కష్టాలను తెలుసు కున్నామన్నారు. గతంలో రైతులకు రాయలసీమ జిల్లాలలో వేరుశనగ కానీ ఇతర పంటలు పోయినవాళ్ళకి ఇంతవరకు గాని సబ్సిడీ ప్రకటించిన పాపాన పోలేదన్నారు. అలాగే గత ప్రభుత్వాలు బ్యాంకులో లోన్ తీసుకుంటే నేరుగా బ్యాంకు ఖాతాలోకి నష్టపరిహారం పడేదని కానీ ఈ ప్రభుత్వం వాలంటీర్స్ ను పేట్టి కేవలం వాళ్ల కార్యకర్తలకు మాత్రమే పంటలు పోయినట్టు రాపిచ్చుకొని కొంతమంది రైతులకు మాత్రమే ఇన్సూరెన్స్ పడేవిధంగా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని తెలిపారు. రైతు భరోసా పేరుతో 13 వేలు అని చెప్పి కేవలం 7500 వేలు మాత్రమే అది కూడా 2 వేలు ఒకసారి 5 వేలు ఒకసారి రైతులకు బిక్షం వేసినట్టు వేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.

## ప్రజలకు దుప్పట్లు పండ్లు పంపిణీ



**గుడివాడ, (జనస్వరం) :** గుడివాడ పట్ట స్థానిక తట్టివర్రు రోడ్లో నివాసం ఉంటున్న పేద ప్రజల మధ్యలో క్రిస్మస్ కేకు కట్ చేసి దుప్పట్లు మరియు స్వీట్ బాక్సు అందజేసిన గుడివాడ పట్టణ జనసైనికులు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో క్రిస్మస్ వేడుకలు అందరూ చేసుకోవాలని ఆలోచనతో ఊరు చివర ఉన్న పేద ప్రజల మధ్యలో కుల మతాల అతీతంగా క్రిస్మస్ సంబరాలు చేసుకోవడం జరిగింది. శాంతి, కరుణను ప్రపంచానికి ప్రబోధించిన మహనీయుడు ఏసు క్రీస్తు ప్రస్తుత విపత్కర పరిస్థితుల నుండి మానవాళిని రక్షించాలని ప్రార్థిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపు కుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు. షేక్ మీరా షరీఫ్, అయ్యప్ప, శాయన నాని, పవన్, చరణ్, నాగ సాయి, వీర మహిళలు మేరీషా, కీర్తి, హాసిని, సాయి, జనసైనికులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా మండల జనసేనపార్టీ అధ్యక్షులకు ఘన సన్మానం



**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ ఉమ్మడి విజయనగరం జిల్లా మండల అధ్యక్షులుగా నియమించబడిన వారికి గజపతినగరం నియోజకవర్గం నాయకులు మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో 9 నియోజకవర్గాల నుంచి వీర మహిళలు, సీనియర్ నాయకులు, జన సైనికులు, స్థానిక సంస్థల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరయ్యారు. నూతనంగా నియమించబడిన మండల అధ్యక్షులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, రాష్ట్ర ఐటీ కోఆర్డినేటర్ సభ్యులు సతీష్, కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి, ఉత్తరాంధ్ర వీర మహిళా కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్, పాల్గొన్నారు.

## సీఎం జగన్ మాట తప్పి ఉన్న పింఛన్ లనే పీకేసాడు



**నెల్లూరు (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 225వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ మసీదు సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇప్పుడు అనుభవిస్తున్న అధికారం కోసం సుదీర్ఘంగా చేసిన పాదయాత్రలో చెప్పిన మాటలన్నీ అసత్యాలే అని సీఎం జగన్ రెడ్డి గారు నిరూపిస్తున్నారని అన్నారు. పాదయాత్రలో వెళ్ళిన ప్రతి చోట వృద్ధులను ఉద్దేశించి వారి సొంత కొడుకు చూసుకోకపోయినా తాను చూసుకుంటానని 3వేల రూపాయల పింఛన్ ఇస్తా మని తెలిపారని కానీ నేడు కాలయముడులా మారి రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షలకు పైగా పింఛన్లు తొలగించారని, జిల్లాలో లక్షకు పైగా పింఛన్లు తొలగిం చారని, ఒక్క నెల్లూరు సిటీ నియోజకవర్గంలోనే 5వేలకు పైగా పింఛన్లను తొలగించారని అన్నారు. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్ అనేది సామాజికంగా భద్రత కల్పిస్తుందని, కన్నబిడ్డలు చూసుకోకపోయినా ప్రభుత్వం అండగా ఉందనే భరోసా కల్పిస్తుందని, కానీ నేడు వైసీపీ ప్రభుత్వం కుటుంబ సభ్యుల ఆదాయాలను, కరెంట్ బిల్లులను, వాహనాలను లెక్కగట్టి అవ్వాతాతలకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు పింఛన్ తొలగించారని, ఇదేనా కన్నబిడ్డలు చూసుకోకపోయినా తాను చూసుకుంటా నని చెప్పిన మాటకు అర్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలిలో పేక మేడ ఈ వైసీపీ ప్రభుత్వం.. ఎప్పుడు కూలిపోతుందో తెలియదు

### గునుకుల కిషోర్



**నెల్లూరు (జనస్వరం) :** వైసీపీ అనుసరిస్తున్న రాజకీయ విధానాలపై జనసేన పార్టీ గునుకుల కిషోర్ నెల్లూరు సిటీ సుబేదారు పేట, అనురాధ స్పోర్ట్స్ జంక్షన్ వద్ద గల ఆయన కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలిలో పేక మేడలు కడుతున్న ఈ వైసీపీ ప్రభుత్వం త్వరలో కూలనుంది. పేకాటంటే జిల్లాలో ఈ మధ్య ఇటీవల కాలంలో పట్టుబడిన వైసీపీ సీనియర్ నాయకుల గురించి మాత్రం కాదు నిజం. ఒక ప్రణాళిక లేని వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ తలకిందుల అవుతుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. పండుటాకుల వంటి వయవృద్ధులను పింఛన్లు ఏరువేసి దుఃఖానికి గురి చేస్తున్నారు జగన్. 1000గజాల స్థలం ఉంటే.. 300 యూనిట్లు పైబడి కరెంటు వస్తే.. 100 సిసి కి మించి మోటార్ వాహనం ఉంటే కారు ఇలా అనేక షరతులతో పెన్షన్లు ఏరువేత సరైన పద్ధతి కాదు. 1000 గజాలు కూడా స్థలం ఉండకుండా కటిక పేదరికంలో ప్రజలుండాలని జగన్ కోరుకుంటున్నట్లున్నారు. ఈ రోజుల్లో టీవీ ఏసీలు లేని ఇల్లు ఉండవు ఒక టీవీ ట్యూబ్ లైటు రెండు ఫ్యాన్లు వేసుకున్న కూడా 300 యూనిట్లు కరెంటు కాలుతుంది. భార్య భర్తుల్లో ఇద్దరు ఒకరు ఉద్యోగస్తుడైతే,ఐటీ ఉంటే అని ఎన్నో ఆంక్షలు విధించి సంక్షేమ పథకాలు ఏరువేరువేత సరైన పద్దతి కాదన్నారు. నిర్దిష్ట ప్రణాళిక లోపంతో ఆదాయ వనరులు లేకపోవడమే ఈ ఏరివేతకు కారణమని తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా జీతాలు సరైన సమయానికి ఇవ్వలేకున్నారు. ఇక సంక్రాంతి వస్తుంది ఢూ ఢూ బసవన్నలు వచ్చినట్లు ఎన్నికల రానున్నాయని కుల నాయకులు నిద్రలేచారు. ఆ బసవన్నలకూ నాలుగు రాళ్లు లేని వేసుకుందామనుకున్న కొంత మంది కుల నాయకులు ఏమాత్రం తేడా లేదు.ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని కులాల పేర్లతో విడదీసి రెచ్చగొట్టి మనకివి కావాలి.. అవి కావాలని.. ర్యాలీలు ధర్నాలు నిరసనలు చేసి అకస్మాత్తుగా కనుమరుగైపోవడం మామూలే అని అన్నారు. ప్రజారాజ్యం సమయం నుంచి చూస్తున్నాము. కులాల పేరుతో ప్రజలను వేరుచేసి భ్రమలో ముంచేత్తి ఫలానా నాయకులను వారి కుటుంబాలను గెలిపించేందుకు కుల నాయకులు సిద్ధంగా ఉన్నారు. రేపు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఎన్నికల్లో గెలిస్తే 5% రిజర్వేషన్ ఇస్తాను అనే మాయమాటలు చెప్పిన జగన్ కి వత్తాసు పలికిన మా కుల నాయకులు మూడు సంవత్సరాలు కనబడకుండా పోయి ఈరోజు ఎలక్షన్లు మూడున్నర సంవత్సరం తర్వాత ఎలక్షన్లు వస్తున్నాయి ఈ హామీలిస్తే మేము ఓటేపిస్తామని చెప్పి మరోసారి బూటక ప్రమాణాలు ఇప్పించి ప్రజలను మోసం చేసే పరిస్థితి కనపడుతుంది. వీరంతా కూడా ఏ కులానికి కూడా ప్రతినిధులు కాదు ఎందుకంటే వారు ఆపదలో ఉన్న సమయంలో ఎవరూ వారిని ఆదుకోలేదు కాపులకి ఇస్తానన్న 5% రిజర్వేషన్ ఇవ్వనప్పుడు గానీ, వారి బిడ్డలకు విదేశానానికి అవసరమైన ఋణాలు కల్పనలో గాని కాపులకు అందవలసిన నిధులు వేరే దారులు మళ్ళించేటప్పుడు గానీ మీరు చోద్యం చూస్తూనే ఉన్నారు కానీ ఒరగబెట్టిందేమీ. ప్రస్తుత వైసిపి రాజకీయ విధానం మయసభను తలపిస్తుందని.. అన్నీ ఉన్నట్లున్నాయి కానీ ఏమీ లేనట్లే ఉందని.రాష్ట్ర అభివృద్ధి రాజధాని లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని రాష్ట్ర అభివృద్ధి సాధించాలన్నా అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకీ అందరికీ అందాలన్నా పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాల్సిందేనని. రానున్నది జనసేన ప్రభుత్వమే.. ప్రజలందరూ గాజుగ్లాసుకు ఓటు వేసి పవన్ కళ్యాణ్‌కి ఒక్క అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధి కాంక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు ప్రశాంత్ గౌడ్, కంథర్, హేమచంద్ర, షాజహాన్, ఇంతియాజ్, ఉమాదేవి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం

### - ప్రజాస్వామ్య పరిరక్షణ అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు



**విజయవాడ (జనస్వరం) :** విజయవాడలో "ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం- ప్రజాస్వామ్య పరిరక్షణ" పేరిట అఖిలపక్ష సమావేశంలో జనసేనపార్టీ నుండి పిఎసి సభ్యులు కందుల దుర్గేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మదుసూధన్ రెడ్డి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి డా. వడ్లపట్ల సాయి శరత్ పాల్గొన్నారు. సాయి శరత్ మాట్లాడుతూ ప్రశ్నించిన ప్రతిపక్షాలపై, మీడియాపై, న్యాయస్థానాలపై, ప్రజా సంఘాలపై, ప్రజలపై, గృహ దహనాలు, విధ్వంసాలు, అత్యాచారాలు, హత్యలు, నిత్యకృత్యమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజాకీయ నాయకులపైనే కాకుండా, సామాన్యులపై కూడా ఇదే స్థాయిలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం ఎక్కువైపోయిందని విమర్శించారు. ఆఖరికి డ్వాక్రా మహిళలను బెదిరించి సభలకు తీసుకువెళ్తున్నారన్నారు. నల్ల చున్నీలు వేసుకు వస్తే బయపడి ఆడవారి అత్మగౌరవానికీ భంగం కలిగంచేలా ప్రవర్తిస్తూ వారి సభలకు కలం తీసుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంక్షలు పెట్టి కలానికీ, అమ్మాయిల చున్నీలకీ కూడా భయపడే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే ఇంతకంటే ఘోరమైన పరిస్థితి లేదనీ ధ్వజమెత్తారు. ఏ రాష్ట్ర చరిత్రలో కూడా కనీవినీ ఎరుగని విధంగా ముఖ్యమంత్రి పరదాలు కట్టుకుని తిరగడం ఈ ఆంధ్ర రాష్ట్ర దౌర్భాగ్యమని సాయి శరత్ పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రతి ఒక్కరు దీక్షా కంకణ బద్ధులై పోరాడాలని కోరారు.

## బాధిత చిన్నారులను పరామర్శించిన బండ్రెడ్డి రామకృష్ణ



**నూజివీడు (జనస్వరం) :** హీలియం గ్యాస్ బెలూన్ పేలి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నరులు షేక్. మాలిన్, పరస మలికలను కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ పరామర్శించారు. ఆయన చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారికి న్యాయం జరిగే వరకూ జనసేన అండగా ఉంటుందని తెలిపారు. డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించవలసిందిగా కోరారు. జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా మరీదు, శివ రామకృష్ణ, విజయవాడ రూరల్ ప్రధాన కార్యదర్శి లంకే సురేష్, ముసునూరు మండలం ప్రధాన కార్యదర్శి ప్రేమ్ చంద్ ఉన్నారు.

## పెన్షన్ తొలగిస్తామని నోటీసులు ఇచ్చిన బాధితుల తరపున జనసేనపార్టీ నిరసన

**పెందుర్తి (జనస్వరం) :** 88 వార్డ్, యాదవ్ జగ్గరాజుపేట గ్రామంలో సుమారు 72 పెన్షన్ దారులను తొలగిస్తామని నోటీసులు ఇచ్చిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలు నుండి వీరికి పెన్షన్లు వేరువేరు ప్రభుత్వాలు ఇస్తూ వస్తున్నాయని, ఇప్పుడు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కొత్త కొత్త నిబంధనలు తీసుకుని వచ్చి పెన్షన్లు తీసివేయడాన్ని జనసేన పార్టీ ద్వారా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత 18 సంవత్సరాల నుండి తీసుకుంటున్న పెన్షన్ లును ఇప్పుడు కొత్త నిబంధనలు చూపించి తొలగించడానికి ప్రభుత్వానికి ఎటువంటి హక్కు ఉందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నామన్నారు. వృద్ధులు, వితంతువులు పెన్షన్లు తీయడంతో పాటు అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుల పెన్షన్లు కూడా తీయడాన్ని ఇక ప్రభుత్వాన్ని రాజన్న ప్రభుత్వం అంటామా లేక రాక్షక ప్రభుత్వం అంటామా ప్రజలే చెప్పాలని, వీరందరూ తరపున ఈరోజు సచివాలయం అడ్మిన్ కి త్వరగా వీళ్ళందరికీ పెన్షన్ లు వచ్చేలాగా అమలు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వీరికి తర్వాత నెలలో పెన్షన్ ఇవ్వలేని యెడల వీరు తరుపున జనసేన పార్టీ ప్రభుత్వంపై మరింత ఒత్తిడి వచ్చేలాగా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ యొక్క పెన్షన్ మీద ఆధారపడే మీరు జీవనం సాగుతుంది కావున మీడియా ప్రతినిధులు కూడా మాకు సహకరించి ఈ యొక్క సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లాలా కృషి చేయాలని, స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి, స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు గారి కి ఎన్నికల్లో ప్రజలు తాలూకు ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యల మీద పట్టవా అని ప్రశ్నిస్తూ మీరిద్దరూ కూడా ఈ యొక్క గ్రామంలో పర్యటించి వీరికి పెన్షన్ వచ్చేలాగా కృషి చేయాలని, లేని యెడల రేపు రాబోవు రోజుల్లో ప్రజల వ్యతిరేకతను ఓటు రూపంలో మీకు చూపించవలసి వస్తుందని హెచ్చరిస్తున్నామని చెప్పడం జరిగింది. స్థానిక నాయకులు చిన్నా మాట్లాడుతూ మా యొక్క గ్రామంలో ఈ యొక్క పెన్షన్ లకు నోటీసులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, పేద ప్రజల్ని ఈ విధంగా ఇబ్బంది పెట్టడానికి ప్రభుత్వాన్ని దుశ్చర్య పరిగణిస్తూ తప్పకుండా రావే రోజుల్లో ఈ పేద ప్రజల వెనకాల జనసేన పార్టీ ఉంటుందని, పేద ప్రజల కోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఎంతవరకైనా వెళ్తామని మీ అందరికీ మాటిస్తామని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్, బాబురావు, ప్రసాద్, గోపి, చలం, చిన్నారావు, మరియు జనసైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వం తొలగించిన పెన్షన్లపై ధ్వజమెత్తిన ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు




**ఏలూరు (జనస్వరం) :** రాష్ట్రంలోనూ ఏలూరు నియోజకవర్గంలోనూ ఏదైతే ప్రజల సంక్షేమం అని చెప్పుకుంటున్నారో ప్రభుత్వం గతం నుంచి వస్తున్న పెన్షన్లను ఇప్పుడు తొలగిస్తున్నారని అన్నారు.. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వంపంచాయితీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జీవో నెంబర్ 174 అనుసరించి సచివాలయాల నుంచి వచ్చి మీరు సంతకం పెడితేనే ఇది ఆమోదం అవుతుందని, లేదంటే మీ పెన్షన్లను పీకేస్తారని, ఆ 1000 చదరపు అడుగులు ఎక్కడిది ? ఇంతకుముందు ఇందిరా గాంధీ టైంలో ఐదు సెంట్లు ఇచ్చారు.. తర్వాత ఎన్టీ రామారావు వచ్చిన తర్వాత మూడు సెంట్లు ఇచ్చారు.. 120 గజాలు తర్వాత రెండు సెంట్లు నుండి 96 గజాలకు వచ్చిందని తర్వాత 75 గజాలకు వచ్చింది.. ఈ ఒక్క నెలలోనే దాదాపు 1500 పెన్షన్లను ఏలూరులో పీకేశారు.. అదేవిధంగా రేషన్ కార్డులను తొలగిస్తున్నారని, మీరు తీసుకున్న ఈ నిర్ణయాన్ని జనసేన పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నాం.. అలాగే మీరు పేదవాళ్లు గనక మీకు ఈ గవర్నమెంట్ ఈ స్థలాలను ఇస్తున్నారని చెప్పి, నాగేంద్ర కాలనీలో, మారుతీ నగర్ లో, సుంకరవారి తోటలో అనేక రకాలైన ఏరియాల్లో మురికివాడలు ఎక్కడైతే ఉన్నాయో పేద ప్రజలను అక్కడికి పంపిస్తున్నారని ఎక్కడైతే ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఇళ్ళ స్థలాలను ఇచ్చిన వాటిలో భవన నిర్మాణాలు వాటిలోనే పేద ప్రజలకు ఇళ్ళను ఇచ్చి వారిని ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.. ఈరోజుకి చాలామంది దాదాపు సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నారని, అదేవిధంగా వాలంటరీ చుట్టూ, ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ, ఎండిఓ ఆఫీస్ చుట్టూ,ప్రతిపక్ష నాయకులు దగ్గరికి, ప్రతిపక్ష పార్టీల దగ్గరికి రోజు వాళ్ళ పనులను మానుకొని మా పెన్షన్ పోతున్నాయని మొరపెట్టుకుంటున్నారన్నారు.. గత 20 సంవత్సరాలుగా పెన్షన్లు తీసుకుంటున్నామని, ఇప్పుడు మా పెన్షన్లు పోతున్నాయని తెలిసి చాలా ఆందోళన చెందుతున్నారు.. ఇప్పటికైనా ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆళ్ళనాని బాధ్యతలు స్వీకరించాలి.. ఎందుకంటే ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపించుకున్నారు.. వారి సంక్షేమం కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉందని గుర్తు చేస్తున్నామని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.. ఇప్పటికైనా ఏ ఒక్క పెన్షన్లు పోకుండా చూడాల్సిన బాధ్యత మీ మీద ఉందని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం.. అదే విధంగా 300 యూనిట్లు లేకపోతే ఆ ఇంట్లో ఎవరో ఒకరికి టు వీలర్ ఫోర్ వీలర్ వస్తున్నాయని వంక చెప్పి రేషన్ కార్డులు తీసేయడం, పెన్షన్లు పీకేయడం ఆ ప్రక్రియ కూడా ఏలూరులో చాలా వేబుూ జరుగుతుందని దాన్ని కూడా నివారించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.. ఈరోజు మహిళలని బలవంతంగా రుణాలను తీసుకొని ప్రక్రియ చూస్తున్నాం.. మీకి చ్చిన స్థలం ఎప్పుడు నిర్మాణం చేసుకునే పరిస్థితి లేదని ప్రభుత్వం కట్టేస్తా నన్నారు.. వాళ్లు బేస్మెంట్‌లకి 35 వేల రూపా యలు డ్వాక్రా లోను తీసుకుని ఇవ్వమన్నారని, ఈలోగా ఈ 35000 కి వడ్డీలు కట్టుకోలేక మా పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని నగర ప్రజలు వాపోతున్నారు.. ఈ పరి స్థితుల్లో గెలిచిన ప్రజాప్రతినిధిగా ప్రజలకు న్యాయం చేయవలసినటువంటి ప్రజల యొక్క రక్షణగా ఉండి ప్రజల సంక్షేమాన్ని వాళ్ళకి ఇచ్చే సంక్షేమ ఫలాలు అందించవలసినటువంటి బాధ్యత ఆళ్ళనానికి ఉందని గుర్తు చేశారు.. దొంగ సాకులు చెప్పి పెన్షన్లను తొలగించడం తీవ్రంగా జనసేన పార్టీ నుండి ఖండిస్తున్నాం.. దీన్ని నివారించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రెడ్డి అప్పలనాయుడు హెచ్చరించారు. మాజీ డిప్యూటీ మేయర్ జనసేన నాయకులు శివరామ కృష్ణ ప్రసాద్, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, కోశాధికారి పైడి లక్ష్మణరావు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జనసేన రవి, కార్యదర్శి సరళ, నాయకులు నిమ్మల శ్రీనివాసరావు, బోండా రాము నాయుడు, సురేష్ వీర మహిళలు జె.సుజాత, గన్నవరపు ప్రియా రాణి తదితరులు పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్‌పై దాడిని ఖండించిన జనసేన నాయకులు



**ఆమదాలవలస (జనస్వరం) :** నియోజకవర్గం పొందూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ రేగిడి లక్ష్మిని పరామర్శించి దాడిని ఖండించిన ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు. ఆయన మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చేకా దళితులపై ఇలాంటి దాడులు నియోజక వర్గస్థాయిలో సుమారు పది నుంచి పదిహేను జరిగాయి. కనీసం దాడులపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం ఈ వైసీపీ ప్రభుత్వంలో దళితులను ఇంత చిన్నచూపు చూడటం సరైన పద్ధతి కాదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోంచాడ. చిన్నమనాయుడు, కొంచాడ. సూర్య, గణేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# రద్దయిన పెన్షన్లకు నిరసనగా రిలేనిరహదీక్ష

## మద్దతుగా సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు



**రాయచోటి (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు రద్దయిన పెన్షన్లు శాపమని అన్నమయ్య కలెక్టరేట్ ఎదుట రిలేనిరహదీక్ష చేపట్టిన జిల్లా వి.హెచ్.పి.స్ అధ్యక్షుడు పూసపాటి రెడ్డయ్య. జనసేన పార్టీ తరపున మద్దతు కోరగా సంఘీభావం తెలుపుతూ, రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాల కాలం అవుతున్నా ముఖ్యమంత్రి అభివృద్ధి పక్కన పెట్టి అవ్వ, తాతల, దివ్యంగులు, వితంతువులు, వృద్ధులకు పెన్షన్ మీద ఆధారపడి ఉన్న అర్హుదారులకు గుండె కోత మిగిల్చా రన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజాసమస్యలు మరచి ప్రజాసంక్షేమ అవసరాలకు కాకుండా, అనవసరమైన మాధ్యమాల్లో ప్రభుత్వ ఖజానాన్ని పక్కదోవ మళ్లించి, వారి వ్యక్తిగత అభివృద్ధి రాజకీయ లబ్ధికోసమే దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా ఏదో కారణం చూపి కుట్రతో రద్దు చేసిన పెన్షన్లను వెంటనే పునరుద్ధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాచేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలి

## వినతి పత్రం అందించిన కాపు శంభం గ్రామ జనసైనికులు

**చీపురుపల్లి (జనస్వరం) :** గరివిడి మండలం, కాపు శంభం గ్రామంలో కొంత కాలంగా చెత్త కాలువల్లో నిల్వ ఉండటం వలన గ్రామ ప్రజలు అనా రోగ్యంతో బాధపడుతున్నారు. మంచి నీటి సమస్య కొరత ఉందనే విషయం తెలుసుకొని కాపు శంభం గ్రామ జనసైనికులు గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బాకూరి శ్రీను, చందక బాల, ముల్లు జగదీష్, శ్రీరామ్, గణేష్, ప్రశాంత్, నాని, అశోక్ పాల్గొన్నారు.




# జగనన్న మరొక మోసం - ఫించన్ కోత

## సీజీ రాజశేఖర్

**పత్తికొండ (జనస్వరం) :** జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు సీజీ రాజశేఖర్ మాట్లాడుతూ జగనన్న మరొక మోసం – ఫించన్ కోత అని ధ్వజమెత్తారు. మన అన్న మాటతప్పడు – మడమతిప్పడు? ఎన్నికల ముందు నేను అధికారంలోకి వస్తానే 3000 పింఛన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక దశల వారీగా 250 రూపాయలు ప్రతి సంవత్సరం పెంచుతానని చెప్పారు. ఈ సంవత్సరం రూ.250లు పెంచే క్రమంలో దాదాపుగా లక్ష 70 వేల మందికి విచిత్రమైన కారణాలు చూపుతూ నోటీసులు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ ఉద్దేశం వీరందరికీ పింఛను తీసివేయాలని దురుద్దేశంతో ఈ నోటీసులు ఇచ్చారని అర్థమవుతుంది. తక్షణమే నోటీసులు ఇచ్చిన వారందరికీ పింఛను కొనసాగించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ విరమణ చేసిన వారందరికీ కూడా ఒకటో తారీఖున పింఛన్ అందజేయాలి.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులందరికీ ఒకటో తారీఖున జీతాలు ఇవ్వాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష డెబ్బై వేల మందికి పింఛన్ నిలిపివేయాలని చూస్తున్న వారి పక్షాన.. ప్రభుత్వ ఉద్యోగం విరమణ చేసిన ఫించన్ దారుల పక్షాన.. రాష్ట్ర ఉద్యోగుల పక్షాన వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయలేని క్రమంలో వీరందరి తరపున జనసేన పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

# “గిరి జనసేన” ఆత్మీయ కలయిక



**విజయనగరం (జనస్వరం) :** పట్టణంలోని స్థానిక ఆర్.టి.సి.కాంప్లెక్స్ వద్దనున్న జి.ఎస్.ఆర్. కాంప్లెక్స్ లో గిరి, జనసేన ఆత్మీయ సభను జనసేన నాయకులు, రాష్ట్ర గిరిజన నాయకుడు తుమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసభకు ఉత్తరాంధ్ర నియోజకవర్గాల గిరిజన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలు,గిరిజనులు కోల్పోయిన హక్కులపైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, అలాగే గిరిజన గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి,పార్టీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు, గిరిజన యువతకు తెలిసేలా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ మధ్యనే పార్టీలో చేరిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, జనసేన నాయకులు గురాన అయ్యలును గిరిజనులు, జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ కురుపాం నియోజకవర్గ నుండి జనసేన పంచాయతీ సర్పంచ్‌గా గంగాధర్‌ను సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర మహిళా కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్, రాష్ట్ర దళిత నాయకుడు, జనసేన నాయకులు ఆదాడ మోహన్, విజయనగరం జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ రాజేంద్ర, గిరిజనులను ఉద్దేశించి గిరిజన చట్టాలు, హక్కులు గూర్చి ఐఖ్యత కొరకు జనసేనపార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాట్లాడారు, అలాగే శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన నాయకులు సాలాచన సఖ్ముకరావు మన్యం జిల్లానుండి వచ్చిన నాయకులు మీనక చిన్నారావు, ఉత్తరాంధ్ర నాయకులు హక్కులు, చట్టాలు కోసం మాట్లాడుతూ జనసేన నియోజకవర్గాల్లో, గ్రామాల్లో జనసేన బలోపేతం చేయడానికి ఉద్దేశించి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో పల్ల సురేష్, తిమ్మక బాబూరావు, శివ,జనసేన పార్టీ బలోపేతం చేయడానికి ఆదివాసీ హక్కులు కాపాడుకునేందుకు విలువైన సందేశం ఇవ్వడం జరిగింది.

# పిఠాపురం పట్టణ జనసేన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఇంచార్జి మాకినీడి శేషు కుమారి




**పిఠాపురం (జనస్వరం) :** కె.వి.కె.టీ ఫంక్షన్ హాల్‌లో, జనసేన పార్టీ ఇంఛార్జి మాకినీడి శేషుకుమారి అధ్యక్షతన పిఠాపురం పట్టణ జనసేన పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శేషుకూమారి మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పిఠాపురం పట్టణ పార్టీ కార్యవర్గం నియామకం చేయడం జరుగుతుంది. దీనికి అనుగుణంగా ప్రతి ఒక్క జన సైనికుడు కూడా వారి వారి అభిప్రాయాలు తెలియజేసి కార్యవర్గాన్ని బలపరచాలన్నారు. పిఠాపురం నియోజకవర్గనికి పట్టణం కుంభస్థలం లాంటిది.. అలాంటి పట్టణంలో ప్రతి జనసైనికుడు కూడా కార్యకర్తగా మారాలి. పట్టణంలో ఉన్న 30 వార్డుల్లో వార్డుకి పది మంది బలమైన కార్యకర్తలు తయారయ్యి వార్డు కమిటీలుగా ఏర్పడి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి అధికార దిశగా అడుగులు వెయ్యాలని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను, వారి బాటలో నడుచుకుంటూ ప్రజల్లోకి తీసుకెళ్లి బలంగా పనిచేయాలని దిశానిద్దేశం చేశారు. టౌన్ నాయకులు బుర్ర సూర్య ప్రకాష్ ఈ ఏర్పాట్లు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జనసైనికుల అభిప్రాయ అనుసారం పిఠాపురం పట్టణ అధ్యక్షుడిని నియమించడం, పిఠాపురం కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగు తుందని శేషు కుమారి తెలిపారు. రాష్టానికి పవన్ కళ్యాణ్ ప్రత్యాయమని, పేదలకు న్యాయం జరగాలన్న, రాష్టానికి ఉన్న ఆర్థిక సమస్యలు తీరాలన్న పవన్ రావాలని ఆ దిశగా కార్యకర్తలు అందరూ ముందుకు వెళ్లి పార్టీ బలోపేతనికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి జనసైని కుడికి, కార్యకర్తకు, నాయకులకు, మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, చీకట్ల శ్యాం కుమార్, పిఠాపురం పట్టణ నాయకులు బుర్ర సూర్య ప్రకాష్, చెల్లుబోయిన సతీష్, మాజీ కౌన్సిలర్ కర్రీ కాశీ విశ్వనాథ్, జనసేన కౌన్సిలర్ అభ్యర్థి పల్నాటి మధు, మేళం రామకృష్ణ, కసిరెడ్డి నాగేశ్వరరావు, బొజ్జ కుమార్, వేల్పూల చక్రధర్, పబ్బినీడి ప్రసాద్, తోట సతీష్, నామా శ్రీకాంత్, చెల్లుబోయిన నాగేశ్వరరావు, సికోలు రాజశేఖర్, మైనాబత్తుల చిన్న, గరగ బాబీ, వినయ్, పసుపులేటి గణేష్, రెడ్డిపల్లి బాబురావు, చొడిశెట్టి నాని, చోడిసెట్టి రాజా, మగపు సతీష్, పుణ్యమంతుల నంది బాబు, చెల్లుబోయిన విజయ్, కొండేపూడి శివ, జి సురేష్, పిట్ట చిన్న, బుద్దాల చంటిబాబు, ఖండవల్లి సూర్యకుమారి, సిరా రాజు, దాకే ప్రసాద్, సుబ్రమణ్యం, టౌన్ జన సైనికులు, నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**సాకే మురళి కృష్ణ**



**నార్పల (జనస్వరం) :** మండలంలోని కస్తూర్బాయ్ పాఠశాలలో శ్రీనిధి అనే తొమ్మిదవ తరగతి చదువుతున్న అమ్మాయి.. క్రిస్మస్ సెలవులు సందర్భంగా ఇంటికి వెళ్లి రావాల్సిన అమ్మాయి ఇంటి నుండి లేటుగా హాస్టల్ కు వచ్చిందన్న కారణంతో, అక్కడ పనిచేస్తున్నటువంటి అకౌంటెంట్ అనిత, జనప్రియ విద్యార్థిని కొట్టి 2గంటల పాటు క్లాసులో పిలుచుకోకుండా బయట నిల్చోబెట్టారు. విద్యార్థి మనస్థాపానికి గురై బాత్రూంలోకి వెళ్లి ఫినాయిల్ తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగింది. అనంతపురం ప్రభు త్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అమ్మాయిని పరామర్శించి ఈ విషయాన్ని TOSCC, MEO దృష్టికి తీసుకొనిపోయి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన బాధ్యులను సస్పెండ్ చేయాలని జనసేనపార్టీ జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర, జనసేన పార్టీ నాయకులు పెద్దిరాజు మోహన్, జహీర్ తదితరులు కోరారు.

## చేనేత కార్మికుడికి ఆర్థిక సహకారం



**ధర్మవరం (జనస్వరం) :** ధర్మవరం పట్టణం సత్య సాయి నగర్‌కు చెందిన జనసేన పార్టీ కార్యకర్త చేనేత కార్మికుడు పోతిరెడ్డి శ్రీనాథ్ రెడ్డికు ఇటీవల మగ్గం ఎత్తుకొని వెళ్తూ ఉండగా కాలు క్రిందపడి కాలు ఫ్రాక్చర్ అయ్యింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డిను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు చెప్పి జనసేన పార్టీ తరపున ఆసుపత్రి ఖర్చులకు గాను 5 వేల రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగాల ప్రకాష్ రెడ్డి, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బెస్త శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు పేరూరు శ్రీనివాసులు, బండ్ల చంద్రశేఖర్, దాడితోట కృష్ణయ్య, కాశీమ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్లు తొలగించడం సరైన పద్ధతి కాదు

**జనసేన నాయకులు గురాన అయ్యలు**



**విజయనగరం (జనస్వరం) :** సామాజిక పింఛన్ల తొలగింపు నిమిత్తం నోటీసు లు జారీ చేస్తున్న వైకాపా తీరును జనసేన నాయకులు గురాన అయ్యలు వ్యతిరేకించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా ఇచ్చే పింఛన్లను తగ్గించుకొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పేదలను ఇబ్బందుల పాలుజేసే విధంగా వుందన్నారు. తొలగించేందుకు చూపించిన కారణాలు కూడా సహేతుకంగా లేవన్నారు..విద్యుత్ బిల్లు పెరిగిందనో, ఇంటి విస్తీర్ణం ఎక్కువైందనే రద్దు చేయాలని చూడటం విచిత్రంగా ఉందన్నారు.. అలాగే సచివాలయాల్లో పనిచేసే వలంటీర్లను పార్టీ కార్యకర్తలుగా రాజకీయ ప్రయోజనాలకు వైకాపా ప్రభుత్వం ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. వలంటీర్లతో వైసీపీ సమావేశాలు నిర్వహించడం దారుణమన్నారు.

# ఎన్నికల ముందు ముద్దులు.. తర్వాత జగనన్న గుద్దులు..

**తిరుపతి జనసేన నాయకులు**




**తిరుపతి (జనస్వరం) :** సామాజిక ఫించన్ల తొలగింపుపై తిరుపతిలో జనసేన నిరసన ఫించన్ టంచన్ అంటూ కోట్లాది రూపాయిలు ఖర్చు చేసి మరీ పేపర్లలో ప్రకటనలతో ఆర్భాటాలు చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇప్పుడు లక్షలాది మంది ఫించన్లు తొలగించి వారి ఉసురు కొట్టుకుంటున్నారని జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి ఆరోపించారు. ఫించన్ మీదే ఆధారపడి జీవించే నిరుపేద వృద్ధులకు వేల ఎకరాల భూములు ఎలా వస్తాయో సీఎంకే తెలియాలన్నారు. ఆన్ లైన్ లో తప్పులు దొర్లితే విచారణ చేపట్టకుండా నోటీసులు ఇస్తారా అని నిలదీశారు. ఫించన్ల తొలగింపు నోటీసులపై తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఫించన్లు పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. ఫించన్లు నిలిపివేసి అవ్వాతాతలకు వృద్ధాప్యంలో భరోసా లేకుండా చేస్తారా? పాదయాత్రలో నెత్తిన చేతులు పెట్టి నిమిరిన మీరు అవ్వా, తాతలకు చేస్తోంది అన్యాయం కాదా? మోసం కాదా? మూడేళ్ల క్రితం చనిపోయిన వారు బతికొచ్చి టాక్సులు ఎలా కడతారు. సొంతిల్లు ఉంటే ఫించన్ ఎత్తివేయడం ఏంటి? ఇల్లు ఉంటే అన్నం ఎవరు పెడతారు? వయసు మళ్లిన అవ్వాతాతలంటే బటన్ రెడ్డికి ఎందుకంత పగ అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో మీకు ఓట్లు వేశారన్న కనికరం కూడా చూపరా? కొత్త ఏడాది ఫించన్ లో రూ. 250 కలుస్తుంది అన్న ఆశతో ఉన్న వారి ఆశల మీద నీళ్లు చల్లుతారా? ఫించన్ ఎత్తేసేందుకు మీరు చూపే కారణాలు సహేతుకంగా లేవు. వృద్ధుల ఉసురు కొట్టుకోవద్దు జగన్ రెడ్డి. బటన్ నొక్కి అద్భుత పాలన చేస్తున్నాననుకుంటున్న మీరు ఆ డబ్బు ఎవరి ఖాతాలకు చేరుతుందో తెలుసుకోకపోతే ఎలా? తప్పు జరిగింది సరి చేస్తాం అని చెప్పాల్సిన మీరు చేసిన తప్పుని సమర్ధించుకోవడం ఏంటి? మీకు మీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 26 వేల మందికి ఫించన్ రద్దు చేసినట్టు నోటీసులు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 60 వేల మంది ఫించన్ కట్ చేసేందుకు సిద్ధమయ్యారు, వారికి నోటీసులు కూడా ఇచ్చారు ఇప్పటికే అర్హత ఉన్న లక్షలాది మంది ఫించన్లు తీసేశారు. గడప, గడపన మీ ఎమ్మెల్యేలు, మంత్రుల దగ్గర లబ్దిదారులు మొరపెట్టుకున్నా కనికరం చూపడం లేదన్నారు. స్పందించే మనసు లేని ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డిని అభివర్ణించారు. ఫించన్లు పునరుద్దరించే వరకు జనసేన పార్టీ తరపున బాధితులకు అండగా ప్రత్యక్ష పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆకేపాటి సుభాషిణి, శ కీర్తన, వనజాక్షి, లక్ష్మి, సత్యవంతుడు, రాజమోహన్, మునుస్వామి, రాజేష్ ఆచారి, హిమవంత్, సుమన్, మనోజ్, హేమంత్, సాయిదేవ్, కిషోర్, గోపిస్వామి, ఆదికేశవులు, భాను ప్రకాష్, పురుషోత్తం పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు డ్రామాలు ఆపండి : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 226వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ నోబెల్ స్కూల్ వీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పింఛన్లను తొలగించడమే కాకుండా ఇప్పుడు ఆ తొలగింపులతో తమకు సంబంధం లేదన్నట్టు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల నుండి దిగువ శ్రేణి వైసీపీ నాయకుల వరకు ప్రతి ఒక్కరు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 5వేలకు పైగా పింఛన్లను తొలగించి ఇప్పుడు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తనకు సంబంధం లేదన్నట్లు, రీసర్వే చేయాలి అంటూ డ్రామాలు ఆడుతున్నారని, సర్వే చేసింది వైసీపీ ప్రభుత్వమే కదా ఇప్పుడు మళ్ళీ రీసర్వే చేయాలా అని, ఇంకెన్ని పింఛన్లను ఎత్తేసేందుకు రీసర్వే చేయాలని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి జగన్ రెడ్డి ఒక్క పింఛన్ కూడా తొలగించలేదని మాట్లాడడం, జిల్లా కలెక్టర్లకు బూతులు తిట్టండి అని హితవు పలకడం దేనికి సంకేతం అని అన్నారు. ప్రతి అంశంలో అవినీతివంతం అయిపోయిన ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ఉచితాలకు డబ్బు సర్దలేక రాష్ట్రాన్ని దివాళా తీయించిందని, తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు వేరే దారులు లేక వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపును ఇస్తాయి

- **గురాన అయ్యలును సత్కరించిన అంజనీపుత్ర చిరంజీవి యువత**
- **అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ కు అభినందనలు తెలిపిన జనసేన నాయకులు గురాన, ఆదాడ**




**విజయనగరం, (జనస్వరం) :** ప్రముఖ వ్యాపారవేత్త, జనసేనపార్టీ యువనేత గురాన అయ్యలు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవా సంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు కోయ్యాన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో మెగా ఫ్యామిలీ అభిమానులు, స్థానిక ఆర్.టి.సి.కాంప్లెక్స్ వద్దనున్న జి.ఎస్.ఆర్. హోటల్ లో గురువారం ఉదయం గురాన అయ్యలు ను మర్యాదపూర్వకంగా కలిసి, అయ్యలు ను సత్కరించారు. అలాగే డిసెంబర్ 23, 24తేదీల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ 2022 ముగింపు ఉత్సవాల్లో అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ కు ప్రత్యేకమైన సేవా అవార్డులు రావటంతో జనసేన నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహనరావు, క్లబ్ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షుడు లోపింటి కళ్యాణ్ కు, సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువనేత అయ్యలు మాట్లాడుతూ అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలు అభినందనదనీయమని, తక్కువ కాలంలో ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసి మంచి గుర్తిం పు తెచ్చుకుందని, చేసిన సేవలే గుర్తింపును ఇస్తాయని, నడుస్తూ, నడిపిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యము అనే నినా దంతో వాకర్స్ క్లబ్బులు అన్నీ సమాజానికి స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కి కుమార్, రెయ్యి రాజు, గుల్లపాటి మోహన్ కుమార్, రాజేష్, పత్రి సాయి, ఎంటి రాజేష్, కందివలస సురేష్, ఆనంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లను యధాతధంగా కొనసాగించాలి

**రాజోలు (జనస్వరం) :** పెన్షన్లను యధాతధంగా కొనసాగించాలని కోరుతూ రాజోలు మండల వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు రాజోలు ఎంపీడీవో ఇసుకపట్ల ఇమ్మానియేలు కుమార్ కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ఇంటిపల్లి మాట్లాడుతూ రాజోలు మండల పరిధిలో రెండు వందల ముపై నాలుగు పెన్షన్లను వెరిఫికేషన్ నిమిత్తం సంబంధిత రిమార్క్ లతో మండల కార్యాలయానికి వచ్చినవని, వాటిని నోటీసుల రూపంలో గ్రామ వాలంటరీల ద్వారా ఆయా లబ్ధిదారులకు పంపించడం జరిగిందన్నారు. ఐతే వెరిఫికేషన్ కు వచ్చిన రెండు వందల ముపై నాలుగు పెన్షన్ల లబ్ధిదారులను అర్హులుగా గుర్తించి వారందరికీ పెన్షన్ల యధావిధిగా కొనసాగించాలని ఎంపీడీవోకి లిఖిత పూర్వకంగా కోరినట్లు ఇంటిపల్లి విలేఖర్లకు తెలిపారు. కుంటిసాకులతో పెన్షన్ల నిలుపుదల చేస్తే ఉద్యమం చేబడతామని ఇంటిపల్లి ఆనందరాజు అన్నారు. వినతిపత్రం ఇచ్చిన ఇంటిపల్లి తో పాటు కోఆప్షన్ సభ్యులు కూడా ఉన్నారు.



## డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి : టెక్కలి జనసేన నాయకులు

**టెక్కలి, (జనస్వరం) :** టెక్కలి మండలం మేఘవరం పంచాయితీ పరిధి బొరిగిపేట గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను కొన్ని నెలలుగా పూడిక తీయకపోవటం వలన గ్రామంలో ప్రజలు అనేక వ్యాధులు గురి అవుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు జనసేన నాయకులు దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని టెక్కలి జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తూ టెక్కలి మండలం అభివృద్ధి పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



జనసేనపార్టీ నాయకులు కూరకుల యాదవ్, మెట్ట అవినాష్, టెక్కలి నియోజకవర్గ ఐటీ వింగ్ ప్రతినిధి రాయి సునీల్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుపురెడ్డి సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అసమర్ధ పాలనను ఏకీపారేసిన ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు

**ఏలూరు (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నటువంటి సచివాలయాలు వాలంటీర్లు, ఈరోజు వాలంటీర్ కి సచివాలయ సిబ్బందికి ప్రజాధనంతో జీతాలు ఇస్తున్నామని కానీ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సచివాలయ సిబ్బందులను,వాలంటీర్లను వైయస్సార్ పార్టీ కార్యకర్తలుగా పని చేయించుకునే ఆదేశాలను చూస్తున్నామని రెడ్డి అప్పల నాయుడు అన్నారు.. ఈ రోజున ఏలూరులోని వన్ టౌన్, టూ టౌన్ ఉన్నటువంటి 79 సచివాలయాలలో దాదాపు 1400 మంది వాలంటీర్ పనిచేస్తున్నారు.. ప్రజలను ఏదో విధంగా ఒకసారి మోసం చేయగలిగాం.. ఈసారి ప్రజలు తిరగబడే పరిస్థితి ఉందని, దీనికి ముందుగానే మోసాలు కుట్రలతో ప్రజలను వంచించాలనే ఆలోచనతో నిన్న క్లస్టర్ కి సంబంధించిన వాలంటీర్ గృహ సారధులు ఇద్దరు వాలంటీరు ముగ్గురు కలిపి 5ఏళ్ళు పని చేయాలి.. అదేవిధంగా సచివాలయాలకి ముగ్గురు కన్వీనర్లు, ముగ్గురు కన్వీనర్ చెప్పినట్టుగా ఆ సచివాలయ పరిధిలో ఉన్నటువంటి సచివాలయం 15, 20 మంది వాలంటీర్లు ఉన్నారు.. అక్కడ ఉన్నటువంటి వాళ్ళు పనిచేయాలని ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి కమిటీలను పెట్టి ప్రజలను వంచించిందని అనేక రకాల విమర్శలు చేసినటువంటి నేటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈనాడు వాలంటీర్లను పార్టీ క్యాడర్‌ని ఒక రథసారథిగా వాడటం మీ ఒక్కడికే చెల్లిందని విమర్శించారు.. లేకపోతే వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే మేయర్లు మీరేమైనా డబ్బులు ఇస్తున్నారా ? ప్రజల సొమ్మునే వాళ్లకు జీతాలు గా ఇస్తున్నారు.. అదే విధంగా వైయస్సార్ పార్టీకి మీరు పని చేయాలి.. కార్యకర్తగా గతంలో కూడా వాళ్ల పార్టీ సెక్రటరీ ఈ విధంగానే చెప్పుకున్నారు.. వాలంటీర్లుతో మనం వైయస్సార్ పార్టీ కార్యకర్తలుగా పని చేయాలని వైయస్సార్ ప్రభుత్వాన్ని వైయస్సార్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వాలంటీర్ అందరి మీద ఉందని మీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గుగా లేదా మీకు అని ప్రశ్నించారు.. మీటింగ్‌లో ఈ సందేశాలను పంపిస్తున్నారు.. ఇది ఎంత దుర్మార్గం.. వాలంటీర్లను కట్టు బానిసలుగా వాడుకుంటున్నారు.. వాళ్లకు ఐదు వేల రూపాయలు శాలరీ కాదు కనీస మినిమం వేతనం ఇవ్వాలని, టెన్త్ ఇంటర్మీడియట్ చదువుకున్న పిల్లలు జీవితాలు 5000 కి పరిమితం చేసి వాళ్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని రెడ్డి అప్పలనాయుడు హెచ్చరించారు.. వాళ్లకు రేపు ఏదైనా సమస్యలు వేస్తే మాలాంటి సంఘాలు గాని, ప్రతిపక్షాలు గాని మినిమం వేతనం ఇవ్వాలని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం.. హక్కుల కోసం సంఘాలు పెట్టుకోవాలని, పార్టీని గెలిపించే ఉద్దేశం ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నిస్తున్న.. మీరు వాళ్లకి జీతాలు మీ పాకెట్ నుంచి ఇస్తున్నారా ? మీ ఆస్తులు ఏమైనా అమ్మి ఇస్తున్నారా ? మీరు ఏ రకంగా వాళ్ళని మీ పార్టీకి పని చేయించుకుంటారని ఎదురు ప్రశ్నించారు%ొ%ఇవాళ ప్రజలను మీ పెన్షన్లు పీకేస్తామని, మీ చేయూతను లాగేస్తామని మోసాలకు గురిచేస్తున్నారు.. మీకు ఇస్తున్నటువంటి అమ్మ ఒడిని మీరు గనక వైఎస్ఆర్ సీపీకి సపోర్ట్ చేయకపోతే ఆ వాలంటీర్ తోనే బెదిరిస్తున్నారు.. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసే ప్రక్రియకు పునాది పడిందని, ప్రజలందరూ గమనిస్తున్నారు..ఈ రోజున పెన్షన్ గాని ఒంటరి మహిళ గానీ ఎవరైతే చెప్పులు కుట్టే సోదరులు ఉన్నారో వాళ్లకు వచ్చే పెన్షన్లు కానీ, ఎవరైతే కళాకారులు ఉన్నారో వాళ్లకు వచ్చే పెన్షన్లు, ఇవాళ 300 యూనిట్లు కరెంట్ సాకు చెప్పి పీకేస్తున్నారు.. లేదా 120 గజాల స్థలంలో 1080 చదరపు చదరపు అడుగుల ఇల్లు ఉన్నాయని పీకేస్తున్నారు.. ఒక పక్కన సంక్షేమాన్ని అందిస్తున్నామని చెప్పి మీరు దోచుకున్న ప్రక్రియను కొనసాగిస్తున్నారు.. దీనికి స్థానికంగా ఉన్నటువంటి మేయర్, ఎమ్మెల్యే వారి బృందం ప్రజలను నిట్టనిలువుగా మోసం చేస్తున్నారు.. వాలంటీర్లతో మన సమాచారాన్ని ఆ యొక్క వాలంటీర్ ద్వారా మన వద్ద ఉన్న గోప్యంగా ఉన్న సమాచారాన్ని సేకరించి వాళ్ల ప్రజలు మనోభావాలను దెబ్బతీసే ఒక కుట్ర జరుగుతుంది.. ప్రజానీకం అంత గమనిస్తున్నారు.. మీ పార్టీ యంత్రాంగాలు ఎంతమందినైనా పోషించుకోండి.. మీ పార్టీ కార్యకర్తలని నాయకులని ఎంతమందినైనా పోషించుకోండి.. వాళ్లకి మీ సొంత డబ్బులు జీతాలుగా ఇచ్చుకోండి.. కానీ వాలంటీర్లను ఈ యొక్క ఎలక్షన్ నుంచి తప్పించండి..జనసేన పార్టీ దీనిని తీవ్రంగా ప్రతిఘటిస్తుంది.. ప్రశ్నిస్తుంది.. దీనిమీద తిరగబడుతుంది.. రేపు పొద్దున్న మీరు ఇంటింటికి వెళున్నప్పుడు పొరపాటున ప్రజల యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం.. ఇప్పటికైనా అలాంటి ఆలోచనలని మానుకోవాలని, విరమించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, నాయకులు నిమ్మల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# పెన్షన్ లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చిన వైసీపీ ప్రభుత్వ వైఖరిపై జనసేన పార్టీ నిరసన

**పెందుర్తి (జనస్వరం) :** వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రంలో 4 లక్షల మంది పేద ప్రజలు పెన్షన్ దారులకు నోటీసులు ఇవ్వడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తు, బాధితుల తరఫున జోన్ 8 జీవీఎంసీ ఆఫీస్ వద్ద నిరసన చేశారు. అనంతరం సూపర్డెంట్‌ని కలిసి బాధితుల తాలూకా సమస్యలు వివరించి లిఖితపూర్వకంగా వెంటనే వీరికి జనవరి నెలలో పెన్షన్ ఇవ్వాలని స్థానిక నాయకులు వీర మహిళ పిన్నటి పార్వతి ఆధ్వర్యంలో వినత పత్రం ఇవ్వడం జరిగింది. మీడియా ప్రతినిధులతో పార్వతి మాట్లాడుతూ నోటీసులు తీసుకున్న పేద ప్రజలు గత కొన్ని సంవత్సరాల నుంచి పెన్షన్లు తీసుకుంటున్నారని వారు అప్పుడు ఏ గృహంలో ఉన్నారో ఇప్పుడు అదే గృహంలో ఉన్నారని మరి అలాంటప్పుడు మీకు పెన్షన్ తొలగించే హక్కు ఎవరు ఇచ్చారని, పేద ప్రజలను వృద్ధులను, దివ్యాంగులను ఈ విధంగా రోడ్డుమీద తీసుకొని రావడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సుపరిపాలన చేయమని అధికారం ఇస్తే చెత్త పాలన తో ప్రజలను ఇబ్బంది పెట్టడం వలన మీకు రాబోయే రోజుల్లో ఓటు రూపంలో ప్రజలు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారని మాట్లాడడం జరిగింది. వచ్చిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ అధికారం రాక ముందు రోడ్లమీద తిరిగి ఈ యొక్క పేద ప్రజలను ముద్దులు పెట్టి ఈరోజు పెన్షన్లు తీసివేసి మొట్టికాయలు వేస్తున్నావని, రాజన్న పాలన చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఈనాడు రాక్షకపాలన చేస్తున్నావన్నారు. మా యొక్క పెందుర్తి నియోజకవర్గం లో వేల సంఖ్యలో ప్రజలకు నోటీసులు అందాయని వారికి వచ్చే జనవరి నెలలో పెన్షన్ ఇవ్వలేని ఎడల స్థానిక ఎమ్మెల్యే అన్నపురెడ్డి అదీప్ రాజు బాధ్యత వహించవలసిన అవసరం ఉందన్నారు. మా జనసేన పార్టీ ద్వారా బాధిత కుటుంబాలందరినీ ఏకం చేసి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము, స్థానిక నాయకులు జుత్తడా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ పెన్షన్ 250 రూపాయలు పెంచడం కోసం ఈరోజు ముఖ్యమంత్రి 4 లక్షల మంది పెన్షన్లకు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, మిమ్మల్ని ఎవరు పెంచమన్నారు ఎవరు తీయమన్నారు ? దీనికి మీరు బదులు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. తప్పకుండా రాబోయే రోజుల్లో ప్రజలు తాలూకు వ్యతిరేకత మీకు తెలుస్తుంది అని మాట్లాడడం జరిగింది, నాయకులు శేఖర్ మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో పెన్షన్ దారులకు నోటీసులు ఇవ్వడం వల్ల వారు ఆందోళన చెందుతున్నారని, బాధితు కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని మాట్లాడింది, స్థానిక యువనాయకుడు లక్కీ గోవింద్ మాట్లాడుతూ 94 వార్డ్ లో 240 పేద ప్రజలు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ ముఖ్యమంత్రి 4 కోట్లతో పుట్టినరోజు చేసుకోవడానికి పేద ప్రజల పెన్షన్ను ఆపడం ఎంతవరకు సమంజసం అని, రాబోయే రోజుల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారని మాట్లాడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు మొటురు చైతన్య, శేఖర్, ప్రవీణ్, బాధిత ప్రజలు జనసైనికులు పాల్గొన్నారు.



# మొబైల్ యాప్ లతో ప్రభుత్వోద్యోగులపై నిరంతర నిఘా కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 227వ రోజున



15వ డివిజన్ బాలాజీనగర్ సీపీఆర్ డొంక ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల హాజరు పేరుతో వారి వ్యక్తిగత మొబైల్ ఫోన్లలో ప్రభుత్వ యాప్‌ను ఇంస్టాల్ చేయడం వారిపై నిఘా ఉంచేందుకే అనే అనుమానాలున్నాయన్నారు. హాజరు కోసం అయితే సంబంధిత కార్యాలయాల్లో బయోమెట్రిక్ యంత్రా లనో, ఐరిస్ యంత్రాలనో ఉంచి రెండు లేదా మూడు పూటలా హాజరు తీసుకోవచ్చని కానీ ఫేస్ రికగ్నిషన్ పేరుతో ఫోన్లో సమాచారాన్ని సంగ్రహించే యాప్ ని ఇంస్టాల్ చేయించడం ఏమిటని అన్నారు. ఇది ఉద్యోగుల వ్యక్తిగత భద్రతకు ప్రమాదం అని అన్నారు. ప్రభుత్వ తీరుపై నిరాశతో, ఆవేదనతో ఉండే ఉద్యోగులను పసిగట్టి వారిపై కక్షపూరిత చర్యలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్లను పునరుద్ధరించాలి

## అధికారులకు వినతిపత్రం అందజేత



**రాజంపేట (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలోని టి. సుండుపల్లి మండల అధికారులు వారికి వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు రద్దు చేసిన విషయం పట్ల భాదితులతో కలిసి వినతిపత్రాలు అందజేసిన జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్. ఆయన మాట్లా డుతూ ఏదో చిన్న చిన్న కారణాలు చూపి నోటీసులు జారీ చేసి తొలగించిన పెన్షన్లు తిరిగి పునరుద్దరించాలని కోరారు. సుండుపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇటీవల ప్రభుత్వం వారు అన్ని రకాల పెన్షన్లు సుమారు 200 వరకు ఏదో కారణం చేత నోటీస్ ద్వారా తొలగించడం జరిగింది. సదరు తొలగించిన పెన్షన్ల పై గ్రామాల్లోని పల్లెలు వారీగా పెన్షన్లు దారుల వద్దకు వెళ్ళి విచారించగా.. భూమి లేని వారికి, ఇళ్ళు లేని వారికి, 4 చక్రాలు వాహనాలు లేని వారికి, ఆదాయపన్ను లేని వారికి, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఇలా చాలా రకాలుగా పెన్షన్ మీద ఆధారపడి వారి జీవనాధారం కొనసాగిస్తున్న వారికి కూడా పై వాటిలో ఏదో కారణం చూపి రద్దు చేశారు. కావున దయవుంచి విచారణ చేపట్టి వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు, పెన్షన్లు కోల్పోయి దిగులు పడుతున్న భాదితులు, తదితరులు పాల్గొన్నారు.

# తీసేసిన ఫింఛన్లను పునరుద్దరించాలి

## జనసేన నాయకులు ములకాల జగన్

**గజపతినగరం (జనస్వరం) :** కోల్పోయిన పెంక్షన్లు తిరిగి ఇవ్వాలని జనసేనపార్టీ గజపతి నగరం మండల అద్యక్షలు ములకాల జగన్ పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పేదలందరకి సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్నామని పేపర్లు, టీవీల్లో ఆర్భాటం చేయ డం తప్పా వాస్తవానికి ఇక్కడ ఉన్న నాయకులు, ఉన్న పథకాలు తగ్గించేస్తున్నారనిఅన్నారు. పింఛన్లు జనవరి నుండి పెంచుతామని చెప్పి, అర్హులైన వారికి పింఛన్లు, సంక్షేమ పథకాలు కోత విధిం చడం ఎంతవరకు సమంజసం అని.. పింఛన్లు కోల్పోయిన భాదితు లకు వెంటనే పింఛన్లు పునరుద్దరించాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని కోరారు. భాదితులు తరుపున పోరాటం చేస్తామని తెలిపారు.



# రండి.. తరలిరండి.. యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**పాలకొండ (జనస్వ రం) :** జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేప డుతున్న యువ శక్తి కార్యక్రమం జనవరి 12వ తేదీన రణస్థలం లో జరుగుతుంది. జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు యువతని రాజకీయాల్లోకి అడుగులు వేయించాలనే తపనతో జనసేన పార్టీ యువతకి భరోసాన్ని కల్పించడానికి యువశక్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించబోతుంది. ఈ కార్యక్రమానికి పాలకొండ నియోజకవర్గం యువత హాజరై విజయవంతం చేస్తారని కోరుకుంటు గ్రామ గ్రామాలలో యువశక్తి కార్యక్రమం కోసం యువ తను బలోపేతం చేసేవిధంగా పాలకొండ నియోజకవర్గంలో ప్రచారం చేయ డం జరిగింది. పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బీపీ నాయుడు, అల్లు సాయిరాం కుమార్, మత్స పుండరీకం, జనసేనజానీ, ప్రశా ంత్ పోరెడ్డి, రమేష్ పొట్నూరు, జామి అనిల్, కద్రక సాయి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే జనసేన అధికారంలోకి రావాలి : నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు (జనస్వరం) :** పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, ఈరోజు 43వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని చల్లా వీధి, బ్రాహ్మణ వీధి ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజాబాట సాగుతుంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, ఆనంద్, భాను, తిరుమల, హరిబాబు, దొరబాబు, ప్రసాద్, సందీప్, రాజు, అశోక్, రమేష్, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

## అవ్వా, తాతల ఉసురు జగన్ రెడ్డికి తగులుతుంది

### సర్వేపల్లి జనసేన నాయకులు



**సర్వేపల్లి, (జనస్వరం) :** ఫించన్ల ఎత్తివేతపై సర్వేపల్లిలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వాలంటీర్ వ్యవస్థ ప్రజల కోసం పని చేస్తుందా? వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తుందా? అని జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు బొబ్బేపల్లి సురేష్ ప్రశ్నించారు. ప్రజల కోసం పని చేస్తుంటే అర్హులైన లక్షలాది మంది ఫించన్లు ఎలా తొలగిస్తారని నిలదీశారు. ఫించన్ల ఎత్తివేతపై వెంకటాచలం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పాదయాత్రలో అవ్వాతాతలకు మూడు వేలు ఫించన్ ఇస్తానన్నారు. అధికారంలోకి వచ్చాక ఉన్న ఫించన్లు ఎత్తేస్తున్నారు. మిమ్మల్ని నమ్మి ఓటేసిన అవ్వాతాతలను నట్టేట ముంచుతారా? నిరుపేదలకు వేల ఎకరాలు ఎక్కడి నుంచి వస్తాయన్న ఆలోచన కూడా మీకు లేదా? వైసీపీని అధికారం కట్టబెట్టి రాష్ట్ర ప్రజలు భస్మాసుర హస్తాన్ని తమ నెత్తిన పెట్టుకున్నారు. నోటీసులు ఇచ్చిన లక్షా 60 వేల మందికి సామాజిక ఫించన్లు భేషరతుగా పునరుద్ధరించాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. సర్వేపల్లి నియోజకవర్గంలో ఫించన్లు కోల్పోయిన అర్హులు విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తే వారి ఫించన్లు పునరుద్ధరించేలా అధికారుల మీద ఒత్తిడి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. ఫించన్లు పునరుద్ధరించకుంటే జనసేనపార్టీ తరపున ఉవ్వెత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.




దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి జగన్! – 'ది ప్రింట్' నివేదిక

# సర్వేపల్లి కాలువపై ఇళ్ళు కూల్చకుండా ఆపింది మేమే

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 228వ రోజున 16వ డివిజన్ గుర్రాలమడుగు సంగం ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ మూడేళ్ళు మంత్రిగా ఉన్న నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ నియోజకవర్గంలో కనీస అభివృద్ధి కూడా చేయలేదన్నారు. కేవలం మూడు కాలువలకు గోడ కట్టే తన బినామీ కాంట్రాక్టు కోసం తహతహలాడుతూ పేదల ఇళ్ళు కూలగొట్టారని అన్నారు. మైపాడు గేటు వద్ద జాఫర్ సాహెబ్ కాలువ గట్టుపై పేదల ఇళ్ళను అర్ధరాత్రి దోపిడీ



దొంగల్లాగా ఎలా కూల్చారో అందరం చూసామన్నారు. సర్వేపల్లి కాలువకు రివిట్మెంట్ గోడ కట్టేందుకు గత అంచనాలను బేరీజు వేసుకుని చూస్తే 30 కోట్ల రూపాయలు కూడా కాదని అలాంటిది ఆ కాంట్రాక్టు విలువను సుమారు 120 కోట్ల రూపాయలకు పెంచి తన బినామీకి అప్పజెప్పి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సర్వేపల్లి కాలువపై నివసించే వేలాదిమంది పేదల ఇళ్ళను కూల్చేందుకు వారి ఇళ్ళకు కరెంట్ కట్ చేసి, జగనన్న కాలనీల్లో ప్రత్యామ్నాయ ఇళ్ళు కట్టే వరకు అద్దె ఇస్తుంటాం అని చెప్పారని, కానీ ఆ ప్రయత్నాలను మేము హైకోర్టుకి వెళ్ళి ఆపడం జరిగిందన్నారు. తాము కనుక ఆపకుంటే ఎటువంటి ప్రత్యామ్నాయం చూపకుండా జాఫర్ సాహెబ్ కాలువపై కూల్చినట్టు వేలాది ఇళ్ళను అర్ధరాత్రి దొంగల్లాగా నేలమట్టం చేసుండేవారని అన్నారు. ప్రజలకు అండగా ఉంటామని, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తరహా ఇళ్ళు కూల్చే రాజకీయాలను తాము చేయమని, వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో నెల్లూరు సిటీ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తానని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన - గిరిసేన జనం వద్దకు జనసేన



**పాలకొండ (జనస్వరం) :** జనసేన –గిరిసేన జనం వద్దకు జనసేన (42వ రోజు) కార్యక్రమం పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం నందివాడ గ్రామంలో జనసేన నాయకులు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన జానీ మాట్లాడుతూ వైస్సార్సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి సంత్సరం జాబ్ కేలండర్స్ పేరుతో జాబ్స్ నోటిఫికేషన్స్ ఇస్తామని చెప్పి నేటికీ ఒక్క జాబ్ కూడా ఇయ్యకపోవడం వల్లన యువతి యువకులు డిగ్రీ, పీజీ, బి.ఈ.డి, డైట్, స్టాఫ్ నర్సింగ్ పోలీస్ శాఖ ఇలా ఏ పోస్ట్ కూడా నోటిఫికేషన్ వదలకపోవడం వలన నిరద్యోగులుగా ఉండిపోతున్నారు అనే ఆవేదన తో పవన్ కళ్యాణ్ జనవరి 12న రణస్థలంలో చేపట్టే యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండని జనసేన జానీ చెప్పడం జరిగింది. బి.పి.నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు యువతని రాజకీయాల్లోకి అడుగులు వేయించాలనే తపనతో జనసేన పార్టీ యువతకి భరోసాన్ని కల్పించడానికి యువశక్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించబోతుంది. ఈ కార్యక్రమానికి పాలకొండ నియోజకవర్గం యువత హాజరై విజయవంతం చేస్తారని కోరుకుంటున్నామన్నారు. మత్స.పుండరీకం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లాలో యువశక్తి భారీ బహిరంగ సభకి శ్రీకారం చుట్టడం శుభపరిమాణం అన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు వచ్చేసి జనసేన – యువశక్తి కార్యక్రమం విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందివాడ జనసేన నాయకులు, సతీష్, చంద్రశేఖర్, వినోద్, తన్విస్, ప్రసాద్, నవీన్, ప్రవీణ్, మరియు పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జామి. అనిల్, కద్రక.సాయి, కర్ణేన సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాల ఖననానికి రూ.5000 ఫీజు వసూలు చేయొద్దు

### కౌన్సిల్ తీర్మానం రద్దు చేయాలని ఏలూరులో నిరసన

**ఏలూరు (జనస్వరం) :** శ్మశాన వాటికలో మృతదేహాల ఖననానికి రూ.5000 ఫీజు వసూలు చేయాలనే కౌన్సిల్ తీర్మానం 53 వ నెంబర్ ను రద్దు చేయాలి. కాటి కాపర్లకు మున్సిపల్ సిబ్బందిగా గుర్తించి వేతనాలు అమలు చేయాలి.. ఏలూరులో విద్యుత్ శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలి.. శ్మశాన వాటికలో కనీస సౌకర్యాలు మౌలిక సదుపాయాలు కల్పించాలని తీర్మానం 53 వ నెంబర్ ను రద్దు చేయాలని కోరుతూ ఈరోజు ఏలూరులోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద అఖిల పక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిన పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ డిసెంబర్ 13వ తేదీన ఏలూరులో




ఉన్న ప్రజలకు గ్రహణం పట్టింది.. చనిపోయిన ప్రతి ఒక్క డెడ్ బాడీ మీద 5000 రూపాయలు వసూలు చేయాలనే దుర్మార్గపు తీర్మానం నంబర్ 53ను ఏలూరు కార్పొరేషన్ మేయర్, వారి కార్పొరేటర్లు, స్థానిక శాసనసభ్యులు సిగ్గులేకుండా ఒక తీర్మానం చేసి స్మశాన వాటికల్లో సౌకర్యాలు కల్పించడం పోయి స్మశాన వాటికల్లో ఉన్న సిబ్బందికి జీతాలు ఇవ్వడం, ప్రజలకు ఫ్రీ సర్వీసు చేయాలని చెప్పాల్సిన నాయకులు సిగ్గు లేకుండా ఒక తీర్మానం చేసి ఐదు వేల రూపాయలు ప్రతి డెడ్ బాడీకి వసూలు చేయడం దుర్మార్గపు చర్య.. ఇది శవాల మీద పేలాలు ఏరుకునే పరిస్థితి.. దీనిని అఖిలపక్షంగా తీసుకుని స్థానిక శాసనసభ్యులకు చెబుదామని అఖిల పక్షంతో కలిసి వెళితే కనీస గౌరవం లేదని, ప్రజా సంఘాలు ప్రతి పక్ష నాయకులు ప్రజా శ్రేయస్సు కోసం వచ్చారని శాసనసభ్యుడికి ప్రజల విజ్ఞప్తులను విందాం అనే వాళ్లు ఇచ్చే రిప్రెజెంట్లను తీసుకుందామని, ఈ తీర్మానాన్ని క్యాన్సిల్ చేయాలనే జ్ఞానం లేనటువంటి ఎమ్మెల్యే కనీసం వాళ్లకు ఇంటర్వ్యూలు ఇప్పిస్తున్నారని ఇలాంటి ఎమ్మెల్యేలు, ఇలాంటి మేయర్లు, ఇలాంటి కార్పొరేటర్లు నగర ప్రజలకు అవసరమా అని రెడ్డి అప్పల నాయుడు ప్రశ్నించారు.. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఎమ్మెల్యే, మేయర్ తీర్మానం 53వ నెంబర్‌నీ క్యాన్సిల్ చేయాలనే ఎక్కడ కూడా డబ్బులు వసూలు చేయకుండా సిబ్బందికి మేము జీతాలు ఇస్తున్నాము.. విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తాం.. అప్పుడు ఏలూరు ప్రజలు హర్షిస్తారు..ప్రజాసంఘాలు కూడా హర్షిస్తాయని ఈ దిక్కుమాలిన తీర్మానాన్ని రద్దు చేయాలని జనసేన పార్టీ నుండి అఖిలపక్షం ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## శ్రీకాళహస్తిలో జనసేన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**శ్రీకాళహస్తి (జనస్వరం) :** పట్టణంలోని నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా నివాస గృహం వద్ద నియోజకవర్గ నాయకులు, జనసైనికులతో కలిసి 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో జనసేన పార్టీ అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజల సమస్యలపైన సమర్థవంతంగా పోరాడామని, 2023 లో పవన్ కళ్యాణ్ బస్ యాత్ర ద్వారా ప్రజల సమస్యలపై పోరాడి 2024లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి అయ్యేలా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయిలో పని చేసి నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో పని చేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, జనసైనికులకు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కొట్టే సాయి, పద్మజ, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు గోపి, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు రవి కుమార్ రెడ్డి, నితీష్ కుమార్, చందు చౌదరి, బాలాజీ, త్యాగరాజులు, జనసైనికులు పాల్గొన్నారు.